RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 248 శుక్రవారం, జనవరి 23 2026, పేజీలు - 8 వెల : 3/-




# ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్

## - రూ.5వేల కోట్లతో పెట్టుబడి



**స్విట్జర్లాండ్:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్ సదస్సు నిర్వహించాలని కోరారు. ముఖ్య మంత్రి ప్రతిపాదనపై స్పందించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వస్తున్నా యని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది సమ్మర్ దావోస్ జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో మానవ వనరులు : సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యా లను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావనకు తీసుకొచ్చారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో తాము భాగస్వామ్యం పంచు కుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్‌లో ప్రతిభావంతమైన మానవ వనరులు న్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక భేటీ వీటికే మా ప్రాధాన్యత : అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. స్కిల్ డెవెలప్‌మెంట్, స్పోర్ట్స్‌కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై చర్చించారు.ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకుంటున్న యూపీసీ వోల్ట్ సంస్థ ఏఐ డేటా సెంటర్ : మరోవైపు దావోస్?లో తెలంగాణకు మరో భారీ పెట్టుబడి లభించింది. కొత్తగా నిర్మించే ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పనున్నట్లు యూపీసీ వోల్ట్ సంస్థ వెల్లడించింది. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో 100 మెగా వాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభు త్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో క్రమంగా రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే రూ. 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికిపైగా ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## 10 మంది మావోయిస్టుల మృతి



**రాంచీ, జనవరి 22:** దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం విధించిన గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల కు మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జార్ఖండ్ సింగ్ భూమ్ జిల్లాలోని కిరిభూమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురు వారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మరణించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిశా, జార్ఖండ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇప్పటికే కూంబింగ్‌ను తీవ్ర తరం చేయడంతో ఆ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం దాదాపుగా తగ్గిపోయింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే.. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న పలువురు అగ్రనేతలు వయో భారంతో ఉన్నారు. వారే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూంబింగ్?ను తీవ్రతరం చేశాయి భద్రతా బలగాలు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కేంద్రం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది.ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఆపరేషన్ కగార్?ను అమలు చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దీంతో దేశంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రాల్లో కూంబింగ్ తీవ్రతరం చేసింది. అందులో భాగంగా ఇటీవల.. ఛత్తీస్?గఢ్?లో జరిగిన వరుస ఎన్?కౌంటర్లలో వందాలది మంది మావోయిస్టులు మరణించారు. మరికొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో అగ్రనేతలు సైతం ఉండటం గమనార్హం.

# పండిన పంటకు గిట్టుబాటు

**- లబ్ధి పొందిన 14.2 లక్షల మంది అన్నదాతలు**
**- రైతుల ఖాతాల్లోకి డబ్బులు మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన**
**- ధాన్యం సేకరణ సక్సెస్**
**- రైతులకు రూ. 18,444 కోట్ల చెల్లింపులు**



**బేగంపేట:** తెలంగాణ రాష్ట్రంలో 2025–26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను అత్యంత విజయవంతంగా పూర్తి చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. గురువారం బేగంపేటలో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో ఎదురైన అనేక ప్రతికూల పరిస్థితులు, ప్రకృతి సవాళ్లను అధిగమించి రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14.2 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందారని ఆయన వివరించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న మంత్రి.. ధాన్యం సేకరణకు సంబంధించి నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం జరగలేదని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.18,444 కోట్లను జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సేకరణ జరిగిన తక్కువ సమయంలోనే నగదు చెల్లింపులు పూర్తి చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన కొనియాడారు. సన్న బియ్యం సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో.. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్న రకం ధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌ను కూడా విజయవంతంగా పంపిణీ చేశామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

పౌరసరఫరాల శాఖలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల అక్రమాలకు తావులేకుండా ధాన్యం సేకరణ పారదర్శకంగా జరిగిందని మంత్రి తెలిపారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే భరోసా కల్పించడం వల్ల రైతులు మధ్యవర్తుల బారిన పడకుండా ఆదుకోగలిగామని చెప్పారు. మిల్లర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, రవాణా, గిడ్డంగుల నిర్వహణలో ఎదురైన సాంకేతిక ఇబ్బందులను అధికారులు ఎప్పటికప్పుడు అధిగమించారని ఆయన అభినందించారు. ముఖ్యంగా సన్న బియ్యం బోనస్ పథకం వల్ల రాష్ట్రంలో సన్న రకాల సాగు విస్తీర్ణం పెరిగిందని.. ఇది భవిష్యత్తులో తెలంగాణను 'సన్న బియ్యం భాండాగారం'గా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నైనీ కోల్ బ్లాక్ వివాదం

**- టెండర్ రద్దుపై రంగంలోకి దిగిన కేంద్ర బృందం**



**హైదరాబాద్** నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వివాదం కొత్త మలు పు తిరిగింది. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని నిర్ణయి ంచింది. ఈ మేరకు కేంద్రం ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు కేంద్ర బొగ్గు శాఖ అధికారు లతో కూడిన ఈ బృందం త్వరలో రాష్ట్రానికి రానుంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు త్వరలో రాష్ట్రానికి వచ్చి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దుపై విచారణ జరపనున్నారు. అసలు టెండర్ రద్దు అవ్వడానికి గల కారణా లను తెలుసుకోనున్నారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టెండర్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# నైని కోల్ బ్లాక్

## టెండర్ల రద్దు అంశం



**న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి 22:** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యం లో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడా నికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది.ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి మూడు రోజుల సమయం ఇచ్చింది కేంద్రం. మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటు ంది.ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పం దించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విష యం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం (గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు

**- ఉదయం 11 గంటలకు విచారణ**



**హైదరాబాద్, జనవరి 22:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్?లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్?పీసీ 160 కింద నందినగర్?లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను అందజేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్?ను ప్రశ్నించనున్నారు.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.హరీష్ రావు రియాక్షన్.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్?ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్

## 270 మందికి జైలు శిక్ష



**హైదరాబాద్:** 2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్?లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు.న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

# కోటప్పకొండకు 3 కోట్లతో రోడ్డు



**కోటప్పకొండ కొత్తపాలెం:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోటప్పకొండ కొత్తపాలెం గ్రామాల మధ్య నిర్మించిన నూతన రహదారిని గురువారం ప్రజలకు అంకితం చేశారు. పంచాయతీరాజ్ నిధుల నుంచి రూ.3.9 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ రోడ్డును మహాశివరాత్రికి ముందే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారని అధికారులు తెలిపారు. 8 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి కోటప్పకొండ క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రధాన సౌకర్యంగా మారనుంది.ఈ రహదారి ప్రారంభంతో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా తరలివచ్చే సుమారు లక్షన్నర మంది భక్తులకు ప్రయాణ కష్టాలు తగ్గనున్నాయి. అంతేకాకుండా, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్?కు తరలించడానికి సులభతరం అవుతుంది. గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.రోడ్డు ప్రారంభోత్సవం అనంతరం పవన్ కల్యాణ్ క్షేత్రంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై కొంత దూరం నడిచి నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ఈ రోడ్డు అవసరాన్ని అసెంబ్లీ సమావేశాల్లో పవన్ దృష్టికి తీసుకురాగా, భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు శివరాత్రి నాటికి రోడ్డును పూర్తి చేస్తామని పవన్ హామీ ఇచ్చిన విషయం గుర్తుచేశారు.ఈ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ కోటప్పకొండలో చేపట్టనున్న గిరిప్రదక్షణ మార్గం నమూనా లేఅవుట్?ను, అలాగే జింకల పార్క్ ప్రాజెక్టును కూడా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురభి కుమార్ గౌడ్ తమ అనుచరులతో కలిసి బిఆర?స్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ ఇంచార్జ్ పట్నం మాణిక్యం, కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో సురభి కుమార్ గౌడ్ కు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ లో చేరినట్లు సురభి కుమార్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నాయకత్వంపై నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, గోపాల్, మురళి, వెంకటేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి మరో భారీ షాక్

**- కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు లాడే బాలు పార్టీకి రాజీనామా బీఆరస్ పార్టీలో చేరిక**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంగారెడ్డి రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు లాడే బాలు పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులు సుమారు వంద మందితో కలిసి బీఆర?స్ పార్టీలో చేరారు. ఇటీవలే పొన్న రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన విషయం తెలిసిందే. తాజాగా సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు యువ నాయకుడు లాడే బాలు పార్టీని విడిచి బీఆర?స్ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో లాడే బాలు బీఆర?స్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో తమకు తగిన గుర్తింపు, లేవని, అందుకే పార్టీని వీడుతున్నట్లు లాడే బాలు ఈ సందర్భంగా తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వరుసగా నాయకులు బీఆరస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికతో బీఆర?స్ పార్టీ మరింత బలపడిందని సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండానే ఎగరాలి అనే నినాదం మరోసారి ప్రతిధ్వనించిందని బీఆర?స్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# పలు సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి జనవరి 22 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లి మునిసిపల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ శ్రీ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీ లో మంజీరా వాటర్ ప్రెషర్ లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ మహిళలు కార్పొరేటర్ కి తెలియచేయగా కార్పొరేటర్ సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి త్రాగు నీటి ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాదయాత్ర లో భాగంగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీ చేసి ప్రభుత్వ హాస్పిటల్ లో అందుతున్న వైద్య సేవలు సదుపాయల గురించి రోగులను మరియు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, ప్రదీప్ రెడ్డి, వెంకట్ యాదవ్, గోపాల్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, రామస్వామి, శివదుర్గ రెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకట్, ప్రభు యాదవ్, సతీష్, రాజు నాయక్, మల్లేష్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, రవీందర్, ఖలీమ్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఖదీణ నాగరాణి, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి ఆ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు. నిర్వహించిన మోకిల పోలీసులు.





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** మోకిల పోలీసువారి ఆధ్వర్యంలో జనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం రోడ్డు భద్రతపై( ఆ రైవ్ ఆ లైవ్) భాగంగా రోడ్డు భద్రత పై అవగాన సదస్సులు, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మోకిల ఇన్స్పెక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెంట్ , సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్ , త్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు అలాగే వాహనం నడిపేటప్పుడు డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 100– కి కాల్ చేసి సమాచారం ఇస్తే తక్షణమే తాము స్పందిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువు కొని వృద్ధులోకి రావాలని ఆకాంక్షించారు, పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ సమరం రెడ్డి, ఎస?లు ధర్మ, రాథోడ్, పద్మ, మండల విద్యాధికారి అక్బర్ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి, జనవరి 22:** దివ్యాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండర్ ను గురువారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవిష్కరించారు. దివ్యాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండరు ను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ చే ఆవిష్కరించినట్టు దివ్యాంగ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బసవరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విశాలాక్షి , సదాశివపేట మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ మొహిస్సిన్, మధుసూదన్ పాల్గొన్నారు.

# పతేనగర్ లో సమస్యలపై పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి జనవరి 22 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలో గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలు సమస్యలపై పర్యటించారు. ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీలో ప్రధాని రహదారిలో వాటర్ వర్క్స?ధికారులు రోడ్డు తవ్వి రోడ్డు వేయకపోవడంతో విద్యార్థులకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను కాలనీవాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ , అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా జల మండలి అధికారులు పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.. రోడ్డు తవ్వి అస్తవ్యస్తంగా మట్టి పోయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబంధించి రోడ్డు పనులు జిహెచంసికి అప్పగించినా వారు పూర్తి చేసేవారని అన్నారు వెంటనే ఈ.ఈ గోవర్ధన్ కి రోడ్డు నిమిత్తం ప్రణాళిక సిద్ధం చేయాలని సిసి రోడ్డు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించారు.. పారిశుధ్యం, దోమల బెడదకు సంబంధించి స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫిర్యాదు చేయగా.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలన్నీ పరిష్కరించి పది రోజుల్లోగా తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, ఈఈ గోవర్ధన్, ఏఈ రంజిత్... డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీను, బిక్షపతి ,విజయ్ కుమార్ ,ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, కుమారి ,జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు..

# ప్రజల మనిషి మల్లారెడ్డి




**- మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** నిరంతరం ప్రజల కోసం ఆలోచించే మనిషి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అని మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు. బుధవారం అలియాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వాఖ్యలను తుడుం గణేష్ ఖండించారు. మల్లారెడ్డి చేసిన సేవలను తెలుసుకొని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గానికి మల్లారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్ల పరిష్కారానికి కృషి చేశారన్నారు. నియోజకవర్గంలో సొంత నిధులతో రోడ్లు, గుడులు కట్టించిన ఘనుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సిఎంఆర్ హాస్పటల్, మల్లారెడ్డి హాస్పటల్ పేరుతో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఎన్నో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో మల్లారెడ్డి కి సాటి ఎవరు లేరని చెప్పారు. ఇలాంటి నాయకుడు ప్రతి నియోజకవర్గానికి ఉంటే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

# చౌటకూర్:బొమ్మారెడ్డిగూడెంలో విద్యుత్ సమస్యలు తీర్చండి



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 22** మండలంలోని బొమ్మారెడ్డిగూడెంలో విద్యుత్ సమస్యలు తీర్చాలని ఆ గ్రామ సర్పంచ్ జైపాల్నాయక్ ట్రాన్స్ కో జోగిపేట డివిజన్ డీఈఈ శ్రీనివాస్ను కోరారు. గ్రామానికి చెందిన రైతులు, గ్రామ పెద్దలతో కలిసి గురువారం జోగిపేటకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ధ్వంసమైన స్తంభాలను తొలగించి కొత్త వాటిని అమర్చాలని, సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద 11 కేవీ లైన్ను తరలించాలని ఆ వినతి పత్రంలో కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ఆశ్రమ పాఠశాల వరకు, ఆలయం నుం డి తట్టెకుంట వరకు, ఎసన్ చెరువు మెట్ల నుండి అలుగు వరకు సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్, స్తంభాలు, కేబుల్ను ఏర్పాటు చేయాలన్నారు. డీఈఈని కలిసినవారిలో గిరిజన తండాకు చెందిన విశ్రాంత అధికారులు భోల పాండురంగం, విఠల్, కార్భశ్రీ రవీందర్నాయక్. గణపతినాయక్, రాజు, విజయ్, కిటు, రాములు పాల్గొన్నారు.ద

# ముప్పిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ.



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు ఆయన నూతన సర్పంచ్ రాజనర్సింహ మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటయ్య. ఇతర పాలకవర్గ సభ్యులతో కలిసి



విద్యార్థులకు ఉపాధ్యాయుల మధ్య అందజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు సభ్యులు తదితరులు యువకులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన అంటే ప్రజల కోసం పనుల పర్యవేక్షణ లో మీ కప్పర సాయి గౌడ్





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ రేషన్ షాప్ నూతన డ్రైనేజ్ లైన్ మ్యాన్ హోల్స్ నిర్మాణాన్నీ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ పర్యవేక్షించారు.ప్రజల కోసం నిరంతరం ప్రజల మధ్య నిలబడటమే నాయకత్వమని కప్పెరా సాయి కిరణ్ గౌడ్ విధానమని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతురి రాజు, సోనీ ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన ఇంద్రేశం నూతన మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన అజయ్ రెడ్డి గురువారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# గ్రామ అభివృద్ధికై కృషి చేస్తా

**- సర్పంచ్ పామేనోల్ల అంజమ్మ**







**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 22** గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ పామేనోల్ల అంజమ్మ అన్నారు గురువారం నాడు తాడు దాన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకొని గ్రామంలో చేపట్టవలసిన పనులను తీర్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు అనంతరం మహిళ సభ్యులు నూతన సమైక్య భవనం పై చర్చ జరిగింది ప్రభుత్వ స్థలం లేక గ్రామస్తులు సర్పంచ్ పాలకవర్గం పై రసాభాసగా మారింది గ్రామంలో గ్రామ కంఠం పురాతన రెండు గుంతలు ఉన్నాయి కదా గుంత పూడ్చేసి స్థలం ఇవ్వాలని గ్రామ సభలో మహిళా సంఘం సభ్యులు కోరారు అట్టి విషయంపై మండల తాసిల్దారు సర్వే చేసి ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉందో చూపించాలని తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తామని అన్నారు ఈ విషయంపై గ్రామంలో రసాభాసగా మారిన గ్రామసభ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌలానా పంచాయితీ కార్యదర్శి సిద్ధమ్మ వార్డ్ సభ్యులు రషీ అహ్మద్ మక్సదలి పాండు జాఫర్ జమాలుద్దీన్ ఉపాధ్యాయురాలు మంగమ్మ అంగన్వాడి టీచర్ మంజుల ఆశా సత్యానందం వర్కర్ జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, రజిత పరమేశ్వర్ రెడ్డి.

**- కాంగ్రెస్ లో మైనారిటీ లకు పెద్దా పిటా**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన నడుస్తోందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉప్పల్ నియోజకవర్గంలోని మైనారిటీ మహిళలకు 175 కుట్టు మిషన్లు మంజూరు అయ్యాయి. మల్లాపూర్ డివిజన్ సుమారు 20 కుట్టు మిషన్లను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అందచేశారు.మల్లాపూర్ లో జరిగిన ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ అద్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమం లో నెమలి అనిల్ కుమార్ ,జానీ భాయ్, ఎస్ వి కిట్టు పాల్గొన్నారు.

# మహిళా సోదరీమణుల భారీ మద్దతుతో కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం 3 వ రోజు రిలే నిరహార దీక్ష



**వాస్తవతెలంగాణా డైలీ న్యూస్/.** రాష్ట్ర ప్రభుత్వ కార్పోరేషన్ లో కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్షకు గురువారం మహిళా సోదరీమణులు భారీ ఎత్తున తరలి వచ్చి దీక్షలో కూర్చోవడం జరిగింది.రిలే నిరహార దీక్ష 3 వ రోజు సందర్భంగా దీక్షా శిబిరాన్ని పలువురు నాయకులు, పలు సంఘాల నేతలు, కాలనీ, బస్తీల వాసులు సందర్శించి ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన దీక్షకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ముఖ్యంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీమతి కోట నీలిమ, సికింద్రాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ జాన్, తోటకూర వజ్రేష్ యాదవ్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్, ఓల్టాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు, పలు సంఘాల నేతలు దీక్షకు మద్దతు ఇచ్చారు.నిరాహార దీక్ష 3 వ రోజున నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల మహిళా సోదరీమణులు దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ దీక్ష నుద్దేశించి శ్రీగణేష్ మరియు వక్తలు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం జరుగుతున్న ఈ పోరాటం కంటోన్మెంట్ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించినది కేంద్ర ప్రభుత్వం ఈ పోరాటాన్ని తేలికగా తీసుకుంటే ఇది ఉద్యమంగా రూపాంతరం చెందు తుంది మహిళలు ఎక్కడ ఉంటే దేవతలు అక్కడ ఉంటారని నానుడి ఇంతమంది మహిళలు ఈ దీక్షలో కూర్చోవడం శుభ పరిణామం మా మహిళా సోదరీమణుల న్యాయమైన కోరికను దేవతలు ఆశీర్వదించి దెయ్యాలు ఆవహించిన బిజెపి నాయకుల మనసులను కరిగించి కంటోన్మెంట్ బోర్డును విలీనం చేయడం ఖాయం ఇంతమంది మహిళలు రోడ్లమీదకు వస్తే ఇక్కడ ప్రాంత ఓట్లతో గెలిచిన ఎంపీ ఈటెల రాజేందర్ ఎక్కడ ఉన్నారు? కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు ఏం పాపం చేశారని అభివృద్ధికి దూరంగా ఉంచుతున్నారు నిధులు లేని కంటోన్మెంట్ బోర్డు కంటోన్మెంట్ ప్రజలకు ఏం న్యాయం చేస్తుంది ఈటెల గారు కంటోన్మెంట్ బోర్డును విలీనం చేపిస్తారా, రాజీనామా చేస్తారా మీరే తేల్చుకోండి కంటోన్మెంట్ బోర్డ్ ను విలీనం చేపించకపోతే కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి, బిజెపి పార్టీకి తగిన శాస్తి చేస్తారు

# బీఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**భారీ జనసమూహం మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లారెడ్డి గార్డెన్, ఎల్లారెడ్డి గూడలో బీఆర్?ఎస్ పార్టీ కాప్ర డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా భారీ జన సమూహం లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆశీస్సులతో జరిగాయి. ఈ సందర్భంగా హాజరైనా ఎమ్మెల్యే బైరీ నవీన్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి , నిండు నూరేళ్ళు అష్టైశ్వర్య లతో ఆయురారోగ్యాలతో, జీవితం లో మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజాసేవలో సుస్థిర స్థానం కల్పించుసుకోవాలని దీవించారు.పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజల మధ్య నిలిచే నాయకుడిగా కొనసాగాలని ఆకాంక్షించారు. గత రెండు మూడు రోజులుగా బ్లడ్ క్యాంప్ లు, హెల్త్ చెకప్ క్యాంప్ లు చేస్తూ ప్రజా సేవలో ఇంకా మును ముందుకు సాగాలని ఎమ్మెల్యే,మరియు జన్మదిన వేడుకలకు హాజరైనా రాజకీయ ప్రముఖుల దీవించారు.ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు.

# మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంత ప్రజల భద్రత కోసం కీలక అడుగు" : నెమలి అనిల్ కుమార్





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో మాణిక్చంద్ రోడ్ నుంచి నాచారం రోడ్ వరకు సరైన వీధి దీపాలు లేకపోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనిల్ పేర్కొన్నారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో నెమలి అనిల్ ఆధ్వర్యంలో (ఐ ఏ ఎల్ ఏ,) కమిషనర్ ఏ. ప్రభాకర్ ని,(ఐ ఏ ఎల్ ఏ) మేనేజర్ విజయ్ కుమార్ ని కలిసి, కొత్త వీధి దీపాల ఏర్పాటు కోసం అధికారిక రిప్రెజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్చంద్ రోడ్ -- శాహీ ఎక్స్?పోర్ట్స్ -- రహేజా విస్టాస్ -- నాచారం ఎక్స్ రోడ్స్ వరకు సరైన లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి వేళ ప్రమాదాలు, భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల భద్రత, ప్రజల రక్షణతో పాటు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి దృష్ట్యా తక్షణమే వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలపై కేవలం మాటలకే పరిమితం కాకుండా, అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కారం వచ్చే వరకు పోరాటం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. మల్లాపూర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది" అని తెలిపారు.

# డివిజన్ సమస్యల పరిష్కారానికి జెడ్ సి, కార్పొరేటర్‌ల సంయుక్త పర్యటన తక్షణ చర్యలు





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్?లోని పలు ప్రజా సమస్యలపై ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారిని కలిసి వివరించిన జీహెచ?ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ . ఈ సందర్భంగా మంత్రి తక్షణమే స్పందించి ఎండోర్స్ చేయడంతో పాటు చర్లపల్లి జోనల్ కమిషనర్ (జెడ్ సి) రాధిక గుప్తా పర్యటించి సమస్యలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, అభివృద్ధి పనులకు తక్షణ అనుమతులు లభిస్తున్నాయని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న ముఖ్యమంత్రి కి డివిజన్ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన సమస్యలు

**– రెడ్డి కాలనీలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులు**

**– ఈసీ నగర్?లో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులు**

**– బిన్ రెడ్డి నగర్‌లో పలు లైన్ల రోడ్ల నిర్మాణ పనులు**

ఈ పనులను సంక్షన్ మంజూరు చేసి వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని కార్పొరేటర్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు నిరంతరం కృషి చేసిన బొంతు శ్రీదేవి యాదవ్ కి ఆయా కాలనీల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్కాపూర్ లో రాజస్థాన్ ఇంజనీర్ ల పర్యటన





**తూప్రాన్ మండలం:** మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ డైరెక్టర్ మురళి లాల్ శర్మ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ కమల్ లు సందర్శించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, రాక్ గార్డెన్, అంగన్వాడి, ఇంకుడు గుంతలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీలో పలు రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ సిబ్బంది వేతనాలు, ప్రతిరోజు నిర్వహించే పని కార్యక్రమాలపై ఆరా తీశారు. అలాగే ఇంకుడు గుంతల పనితీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి విచ్చేసిన అధికారులను సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అధికారి టివిఎం సూర్య, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఏపీవో సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ లు సురేష్, సత్యం, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు పాల్గొన్నారు.

# రామ్ లల్లా ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా ప్రసాద వితరణ

**రెండేళ్ల రామ్? లల్లా ప్రతిష్ఠ వేడుకలు.. కాప్రాలో భక్తి వెల్లువ**




కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిరంలో రామ్? లల్లా ప్రతిష్ఠకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా కాప్ర సర్కిల్ పరిధిలోని కమలానగర్ సత్తిరెడ్డి గల్లీలో భక్తి శ్రద్ధలతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. స్థానిక వ్యాపార సంస్థల యాజమాన్యాలు, వ్యాపారులు పరస్పర సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా శ్రీరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణలు, రామనామ జపంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. రామ్? లల్లా ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఈ తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతతో పాటు ప్రజల్లో భక్తి భావనలు మరింత బలపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా సాగేందుకు స్థానికులు సహకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దుకాణాల యాజమాన్యాలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాప్రా డివిజన్ సి.యస్. నగర్ మరియు సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలలో రూ. 17 లక్షల తో యూజిడి లైన్.

**- ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణి**

కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఈరోజు డివిజన్లోని సి యస్ నగర్ మరియు సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలలో రూ. 17లక్షల వ్యయంతో నూతన యు జి డి పైప్ లైన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ – డివిజన్ లోని సి యస్ నగర్ లో రూ. 10లక్షలు మరియు సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో రూ. 7లక్షలు మొత్తం రూ. 17లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ వ్యవస్థ నిర్మాణం పనులను ప్రారంభించామన్నారు. కాప్ర డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ లో అభివృద్ధిలో నెంబర్ వన్ డివిజన్ గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా కృషిచేస్తున్నానని తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న తనకు రేవంతన్న ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రోత్సహిస్తూ డివిజన్ సమస్యల పరిష్కారానికి కావలసిన నిధులు సమకూర్చుతున్నారని తెలిపారు. కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బ నూరి నాగ శేషు మాట్లాడుతూ – కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కాప్ర డివిజన్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు కాప్ర డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఇద్దరు ప్రజా సంక్షేమానికి పాటుపడే ప్రజానాయకులు కాప్ర డివిజన్ అభివృద్ధి బాటలువేస్తూ స్ఫూర్తినందిస్తున్నారన్నారు. సి.యస్. నగర్ మరియు సాయిబాబా ఆఫీసర్స్ కాలనీల రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ల ప్రతినిధులు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ ఈరోజు తమ కాలనీలలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ ని మరియు కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబురావు, తన్నీరు శ్రీహరి, రాకేష్ యాదవ్, మురళీ, తోటకూర శ్రీకాంత్, మచ్చ శ్రీకాంత్ గౌడ్, జగదీష్ గౌడ్, రిజ్వాన్ ఖాన్,కే రాజు, సత్తిరెడ్డి,ప్రశాంత్ గౌడ్, టిల్లు యాదవ్,ఇమ్రాన్,సురేందర్ రెడ్డి, సంతోష్ చారి, సోంనాథ్, జ్యోతి, లక్ష్మీ, మరియు సి.యస్. నగర్ మరియు సాయిబాబా ఆఫీసర్స్ కాలనీల రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులురఘురామ్ రెడ్డి, అర్చన, జగదీశ్ పాల్గొన్నారు



# మేడారానికి హెలికాప్టర్ సేవలు ప్రారంభం - పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు






**మేడారం** సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వెళ్లే భక్తుల హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తుంబి ఎయిర్?లైన్స్? ద్వారా ఈ సేవలు అందనున్నాయి. ఈ మేరకు హెలికాప్టర్? రైడ్?ను మంత్రి సీతక్క భక్తులు హెలికాప్టర్? సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లడుతూ భక్తుల కోసం రెండు హెలికాప్టర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తుల డిమాండ్? మేరకు రెండు హెలికాప్టర్ల ఏర్పాటు : హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి మేడారం వరకు, తిరిగి మేడారం నుంచి హనుమకొండకు వెళ్లేందుకు ఒక్కొక్కరికి రూ. 35,999 వేలుగా టికెట్ ధర నిర్ణయించినట్లు చెప్పారు. తాడ్వాయి మండలం పడిగాపూర్ హెలీప్యాడ్ నుంచి మరో హెలికాప్టర్ సర్వీసును అందుబాటులోకి తెచ్చారు. భక్తుల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు మేడారం యాత్ర కోసం రెండు హెలికాప్టర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. 9 రోజుల పాటు సేవలు : అంతేకాకుండా కేవలం మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యటించడానికి రూ. 4,800 ధర ఖరారు చేసినట్లు సీతక్క తెలిపారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం భారీగా రూ. 251 కోట్లు కేటాయించినట్లు గుర్తు చేశారు. బుధవారం నుంచి ఈ నెల 31 వరకు ఈ సేవలు కొనసాగుతాయని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి పొందిన మేడారం మహా జాతరను ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. జనవరి 28 నుంచి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం జాతరను నిర్వహించనుంది. జాతరకు ఆర్టీసీ బస్సులు : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 3,495 బస్సులు నడిపించేందుకు టీజీఎస్ ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించింది. జనవరి 25 నుంచి 31 వరకు ప్రయాణికులకు అందుబాటులో బస్సులు ఉండనున్నాయి. ఈ బస్సుల్లో అదనంగా 50 శాతం ఛార్జీలు వసూలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రీజియన్ల నుంచి ప్రత్యేక బస్సుల్ని నడిపించాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. వరంగల్? 1,905, కరీంనగర్? 700, ఆదిలాబాద్? 369, హైదరాబాద్? 281, ఖమ్మం రీజియన్? నుంచి 240 బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల డిమాండ్?కు అనుగుణంగా ఈ సంఖ్యలో మార్పులు చేర్పులు ఉంటాయని ఉన్నతాధికారులు తెలిపారు. జాతరకు బస్సుల్లో సుమారు 20 లక్షల మంది ప్రయాణికులు వెళతారని ఆర్టీసీ అధికార యంత్రాంగం అంచనా వేస్తుంది. ఆర్డినరీ, ఎక్స్?ప్రెస్?ల్లో వర్తించే మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకాన్ని మేడారం ప్రత్యేక బస్సుల్లోనూ అమలు ఉంటుందని ఆర్టీసీ స్పష్టం చేసింది. ఛార్జీలు ఎంతంటే? : రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా ప్రాంతాల నుంచి మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించనుంది. హైదరాబాద్? నుంచి ఎక్స్?ప్రెస్?కు ఛార్జి రూ. 600 ఉండగా గరుడ ప్లస్?కు 1,110గా నిర్ణయించారు. వరంగల్? నుంచి ఎక్స్?ప్రెస్?కు రూ. 250, గరుడ ప్లస్?కు రూ. 500గా టికెట్?ను నిర్ణయించారు. మేడారంలో భక్తుల రాకపోకలకు 50 ఎకరాల్లో తాత్కాలిక బస్?స్టేషన్? రూ. 30 లక్షలతో ఏర్పాటు చేశారు. 50 క్యూలైన్లు ఏర్పాటు చేయగ వీటిలో ఒకేసారి సుమారు 20 వేల మంది ప్రయాణికులు నిలిచే అవకాశం ఉంది. ట్రాఫిక్?ను నిరంతరం పర్యవేక్షించేందుకు బస్?స్టేషన్?లో 76 సీసీ కెమెరాలతో కమాండ్? కంట్రోల్? సెంటర్? ఏర్పాటు చేశారు.

# బిగ్ అలర్ట్.. ఈనెల 27న బ్యాంకుల సమ్మె

**హైదరాబాద్, జనవరి 22:** దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె(27) నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలుహెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్?బీయూ) ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల?సీ), జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(జిఐసి) వంటి సంస్థలలో కొనసాగుతున్న విధంగా తమకు 5 రోజులను అమలు చేయాలని గత 15 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి రోజు 42 నిమిషాలు అధికంగా పనిచేస్తామని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ సెక్టార్‌లో పనిచేస్తున్న వారు సామాజిక జీవితానికి దూరం అవుతున్నందున ఈ విధానాన్ని అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పని దినాలను తప్పనిసరిగా అమలు చేయాలని గత ఏడాది మార్చి 24, 25 తేదీలలో రెండు రోజుల సమ్మెకు పిలుపునివ్వడంతో అమలు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆంజనేయ ప్రసాద్ గుర్తు చేశారు. 9 నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఖాతాదారులు సైతం తమ న్యాయమైన డిమాండ్?ను పరిష్కరించుకునేందుకు జరుగుతున్న సమ్మెకు మద్దతు పలకాలని ఆంజనేయ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. 2024 మార్చిలో వేతన సవరణ సెటిల్?మెంట్? సమయంలో మిగతా రెండు శనివారాలు కూడా సెలవు ఇచ్చేందుకు ఇండియన్? బ్యాంక్? అసోసియేషన్? (ఐబీఏ), యూఎఫ్?బీయూ((ఖఖీదీఖ) ) మధ్య అంగీకారం కుదిరింది. తాజాగా ప్రకటించిన ఈ సమ్మె కార్యరూపం దాలిస్తే.. ప్రభుత్వ రంగ బ్యాంకుల వరుసగా మూడు రోజుల పాటు ప్రభావం పడనుంది. జనవరి 25, 26 తేదీల్లో బ్యాంకులకు సెలవులు. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులు ఆదివారాలతో పాటు రెండవ, నాలుగో శనివారాలు సెలవు పొందుతున్నారు.

# దహతి జీవనం



కాల్ అందుకొని హడావుడిగా ఐసీయూలోకి పరుగులాంటి నడకతో దూసుకు వచ్చిన డాక్టర్ భవాని.. పేషంట్ ముఖంలోకి చూస్తూనే, నిశ్చేష్టురాలై నిలబడి పోయింది. ఆ పేషంట్ కళ్లు తనని చూస్తూనే, ఒక్కసారిగా కొత్తకాంతితో వింతగా మెరిసి.. మరుక్షణం అలాగే నిశ్చలంగా నిల్చిపోయాయి. కట్లు కట్టి ఉన్న తల, ముఖం, బట్టలూ.. అన్నీకూడా రక్తంతో తడిసిపోయి ఉన్నాయి.తల తిరుగుతుండగా నిలిచే శక్తిని కోల్పోయిన డాక్టర్? భవాని.. ఓ కుర్చీలో కూలబడిపోయింది. అప్పటికేఅక్కడికి చేరిన న్యూరోలాజికల్?, ఇతర డిపార్ట్?మెంట్? ఎక్స్పర్ట్స్ పేషంట్ కండిషన్ని తమతమ విధానాల్లో పరీక్షిస్తూ, పెదవి విరిచి..“సీమ్స్? టు బి బ్రెయిన్ డెత్! లెట్అజ్ కన్ఫర్మ్?!” అంటూ పేషంట్ని బ్రెయిం? ఎమ్మారైకి, యాప్నియా టెస్ట్?కీ, న్యూరలాజికల్ ఎగ్జామినేషన్స్?కీ సిద్ధం చేసారు.
అస్సలు ఏమాత్రం ఊహించని సంఘటన కావడంతో తీవ్రమైన దిగ్భ్రమకి లోనైపోతోంది భవాని.ఏమిటీ పరిస్థితి?! ఏనాడైనా పీడ`లలోనైనా ఊహించిందా?! తను ఇంతటి భయంకరమైన పరిస్థితిని?! డాక్టర్?గా ఇన్నేళ్ల తన సర్వీసులో అనేక యాక్సిడెంట్? కేసులు చూసి ఉంది తను. కానీ, ఎన్నడూ ఇంతలా చలించి పోలేదు. తనలోని నవనాడులూ కుంచించుకు పోతున్నట్లు.. తలలోని నరాలు పగిలి పోతున్నట్లూ..శ్రీపతిరావు కదూ ఈ పేషంటూ.. కాకేం?! తను పొరబడే అవకాశం ఏమాత్రం లేదు! ఇంతటి భయంకరమైన యాక్సిడెంట్?కి ఎలా గురైనట్లూ?!!ఇతర ఎక్స్?పర్ట్స్?తోపాటు తనుకూడా యాంత్రికంగా..
“లెట్? మీ ఇంట్రొడ్యూస్? దిస్? జంటిల?మన్? టు యూ ఆల్?. వీరు తిరుపతి గారు. చనిపోయిన వారి పేరు లాయర్? శ్రీపతిరావు. ఇద్దరూ లాయర్లే. ఇద్దరూ మంచి స్నేహితులట కూడా. వీరే పేషంట్?ని ఇక్కడికి తీసుకువచ్చారు” అన్నాడు సీఈఓ.అన్ని తలలూ అటువైపు తిరిగాయి. తల తిప్పకుండా కళ్లు మూసుకుని, దుఃఖాన్ని ఆపుకొంటున్నాడు ఆయన.
గుర్తుపట్టింది భవాని. శ్రీపతిరావుతో బాగా దగ్గరగా తిరిగేవారు.తిరిగి చెప్పడం ప్రారంభించాడు సీఈఓ..“తన కారుకి ఒక ఇసుక లారీ గుద్దుకున్న కారణంగా పేషంట్? శ్రీపతిరావు గారు తీవ్రగాయాల పాలయ్యారు. ఆ విషయం వీరికి ఫోన్? ద్వారా తెలియడం.. వీరు వెంటనే స్పాట్?కి వెళ్లి, తన స్నేహితుడిని దగ్గరలో ఉన్న ఓ విలేజ్? క్లినిక్?లో ఫస్ట్? ఎయిడ్? చేయించి ఇక్కడికి తీసుకురావడం జరిగింది. అన్?ఫార్చునేట్లీ.. వీ కుడ్? నాట్? సేవ్? హిమ్?. యాక్సిడెంట్? కేస్? బుక్? చేసిన పోలీస్? అఫీషియల్స్? కూడా వస్తున్నారు.. దే ఆర్? ఆన్? ద వే! ఇక్కడ విశేషమేమిటంటే.. శ్రీపతిరావు గారు తన తదనంతరం తన అవయవాల్ని మన ‘భారతి ఇన్?స్టిట్యూట్? ఆఫ్? మెడికల్? సైన్సెస్?’కి డొనేట్? చేయాలని విల్లు రాసి, వీరివద్ద భద్రపరిచారుట. నిజానికి తన ఇంటికి దగ్గరలో ఇతర పెద్ద హాస్పిటల్స్? ఉన్నప్పటికీ.. ఆయన మన ‘బిమ్స్?’నే ప్రిఫర్? చేయడం మనందరికీ గర్వకారణం” అంటూ తిరుపతి గారిచ్చిన విల్లుని అందరి ముందు ఉంచాడు.దిగ్భ్రమతో బిగుసుకు పోయింది భవాని. లోలోపల అనేక అలజడులు“నౌ.. లెట్స్? ఫినిష్? ఆల్? ఫార్మాలిటీస్? వెరీ క్విక్లీ! గో ఫర్? ఆటోప్సీ అండ్? ప్రిజర్వ్? ద ఆర్గాన్స్? ఫర్? డొనేషన్? టు ద రిక్వైర్డ్! ఆయన ఈ తిరుపతి గారినే ఎటువంటి నిర్ణయమైనా తీసుకోవడానికి ఈ విల్లులో నామినేట్? చేసారు. యాక్సిడెంట్? అవగానే ముందు జాగర్తగా ఆయన తన మొబైల్లో రికార్డ్? చేసిన మరణ వాంగ్మూల వీడియోని కూడా వీరు మనకి ఇస్తున్నారు’’ అని..“శ్రీపతిరావు గారి కోరిక ప్రకారం వైటల్? ఆర్గాన్స్? అన్నీ తీసి జాగ్రత్త పరిచాక, బాడీని కూడా మనమే హ్యాండ్? ఓవర్? చేసుకుంటున్నాం” అని ముక్తాయించాడు సీఈఓ.“ఆర్గాన్స్?ని వారి కోరిక ప్రకారమే దానం చేద్దాం గానీ, బాడీని మాత్రం.. క్రిమేట్? చేయడమే జరుగుతుంది సార్?” అంటూ.. నూతిలోంచి వస్తున్నట్లున్న గొంతుతో పలికిన భవాని వైపు భ్రుకుటి ముడిచి వింతగా చూసాడు సీఈఓ.“ఏమంటున్నారు డాక్టర్? భవానీ?! ఆయన ఒంటరిట. బాడీని క్లయిం చేసేవాళ్లు కూడా ఎవ్వరూ లేరుట”“నేనున్నాను సర్?” పూడుకుపోతున్న గొంతునివిచ్చుకుని, స్ఫుటంగా పలికింది భవాని.అదిరి పడ్డారంతా.“చనిపోయిన వారు.. నా.. మాజీ భర్త!” డాక్టర్? భవాని గొంతు ఏదో అపరాధ భావంతో సన్నగా వణికింది. తిరుపతి గారి కళ్లు మెరిసాయి. ఆమె వైపు ఆరాధనగా చూసారు. అప్రయత్నంగానే చేతులు జోడించి, కళ్లు మూసుకుని.. ఓసారి తన ప్రాణ మిత్రుడ్ని తలుచుకున్నారు.శ్రీపతిరావు తండ్రి కాలంనాటి పాతకాలపు ఇంటి వద్ద కర్మకాండకి అవసరమైన ఏర్పాట్లన్నీ చకచకా జరిగిపోతున్నాయి. ఆయన స్నేహితులూ, అభిమానులే కాక.. తమ కేసుల్ని ఆయన ఉచితంగా వాదించి గెలిపించడం వల్ల లాభం పొందిన బీదా బిక్కీ.. అంతా ఎక్కడెక్కడినుంచో.. ఏయే ఊళ్లనుంచో.. కార్లలోనూ, బస్సుల్లోనూ, లారీల్లోనూ, బళ్లలోనూ కూడా విషణ్ణ వదనాలతో వందల సంఖ్యలో వస్తున్నారు. అవయవ దానం చేయగా మిగిలిన పార్థివదేహం ఐస్? బాక్స్?లో అంతిమ సంస్కారానికి మొదటి దండని ఆ బాక్స్? మీద ఉంచడానికి ముందుకి వంగిన భవాని చేతులు వణికాయి. శ్రీపతిరావు సూటిగాతన వైపే.. తనలోకే చూస్తున్నట్లుగా ఉంది. పెదవుల మీద వింత తృప్తితో ‘ఎప్పటికైనా నీ చేతుల మీదుగా వెళ్లి పోవడమే నా కోరిక’ అని అతను గతంలో అన్న మాటలు చెవుల్లో గింగురుమంటున్నాయి.దుఃఖం ఆగలేదు భవానీకి. కొంగుతో నోరు నొక్కుకుంటూ ఒక్క ఉదుటున లోపలి గదుల్లోకి వెళ్లిపోయింది. అంతే! అన్ని వందలమంది వచ్చినా అప్పటివరకూ ఆ ఆవరణంతా నిండి ఉన్న ఒక్కసారిగా భళ్లున బద్దలయ్యింది. పెద్ద ఎత్తున గుండెలు పగిలే రోదనలు..“మాకు ఇక దిక్కెవరు?” అంటూ ఆక్రందనలు.
ఇహనో, ఇప్పుడో వర్షించడానికి సిద్ధంగా ఉన్న కారు మేఘం లాంటి బరువైన గుండెలతో యాంత్రికంగానే ఆ పాతఇంటి గదులన్నీ తిరగసాగింది భవాని. ప్రతిగదీ ఇప్పుడు వింతగా తనదిగా తోస్తోంది. ప్రతి గదిలోని వెలుతురు, గాలి, వాసన, తీగ సాగుతున్న ఓ విషాద నిశ్శబ్ద సంగీతం.. తనలోని దిగులుతో మమేకమై, దుఃఖాన్ని పంటి బిగువున అదిమిపట్టి ఒకనాడు తనదైన ప్రత్యేక గది.. ఈనాడు కూడా అలాగే అత్యంత సుందరంగా అలంకరించి ఉంది. తనను శ్రీపతిరావు ముచ్చటపడి స్వయంగా తీసిన ఫొటో.. టేబుల్? మీద అలా నవ్వుతూనే ఉంది. శ్రీపతిరావుతో విడిపోయాక గత దరిదాపు ముప్ఫై సంవత్సరాలలోనూ ఒక్కసారైనా అలా స్వచ్ఛంగానూ, అందంగానూ నవ్వగలిగిందా తను?!..
విడిపోయాక కూడా తనని ఒక్కసారి కలవాలని ఉందని ఎన్నోసార్లు కబురంపాడు. కానీ, తను అతనికా అవకాశం ఇవ్వలేదు. తమ బిడ్డ చనిపోయిందని తెలిసిన తర్వాత కూడా వెళ్లలేదు. మరి ఏమిటిది?!! ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడు ఎందుకిలా ఇంతబాధగా అనిపిస్తోంది తనకి?! ఐసీయూలో తనని చూస్తూనే.. ఆ కొత్త కాంతితో వింతగా మెరిసి.. అలాగే నిలిచిపోయిన శ్రీపతిరావు చూపులకి తనలోని మానవీయతని నిద్ర లేపగలిగే అంతటి గొప్ప అతీతశక్తి ఉందా?!..ఆమె పాదాలు తమ నాలుగు సంవత్సరాల కాపురానికి ఫలంగా కలిగిన బిడ్డ తాలూకు గదిలోకి నడిచాయి. గదిలోకి ప్రవేశిస్తూనే ఆమెలోని దుఃఖం వరద పొంగయి బయటికి తన్నుకొచ్చింది. టేబుల్? మీద పటంలో ఉన్న ఆ పాప చుట్టూ అపురూపంగా లభించే అనేక రకాలపూవులు. పటం ముందు కన్నీటితో ఉన్న శ్రీపతిరావు ఫొటోతో కూడిన ‘బంగారం.. నువ్వులేని జీవితం నాకు శూన్యంరా చిట్టి తల్లీ! కానీ, నాకు ఇంకా మానసిక, నైతిక పరమైన బంధాలు మిగిలి ఉన్నాయి. వాటికోసం.. దివికేగిన నిన్ను అనునిత్యం తలుచుకుంటూనే.. జీవనం సాగిస్తున్నా నాన్నా’ అని రాసి ఉన్న అక్షరాలు.
పుట్టుకతోనే అనేక ఆరోగ్య సమస్యలతో ఈ లోకంలోకి వచ్చింది ఆ ప్రాణి. సరిగా నడవ లేదు. చేతులతో ఏ వస్తువునీ గట్టిగా పట్టుకోలేదు. చూపు సరిగా ఎటూ నిలవదు. మాటలు సరిగా మాట్లాడలేదు. గట్టిగా అరచి మాట్లాడితే తప్ప వినిపించదు!. ఎంత ప్రేమగా, ప్రాణ సమానంగా చూసుకునేవాడు శ్రీపతిరావు.. ఆ బిడ్డనీ! తను మాత్రం.. ఆ బిడ్డ కంట పడితే చాలు..! రాక్షసిగా మారి.. ఓమై గాడ్?!

# హామీలు అమ్మలు చేసేదాకా వెంట పడుతాం మాజీ మంత్రి హరీష్ రావు

**- హామీలు అమలు చేయడం చేతకాకనే.. ప్రజల దృష్టి మళ్లించేందుకు నిన్న నాకు నోటీసు, నేడు కేటీఆర్ గారికి రేవంత్ రెడ్డి సిట్ నోటీసులు పంపిస్తున్నాడు.**

**- నువ్వు ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని కేసులు పెట్టినా.. చివరి హామీ నెరవేరే వరకు నిన్ను వెంటాడుతూనే ఉంటాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు.**

**- 40 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేస్తే.. మెదక్ ను జిల్లా చేసి, మెడికల్ కాలేజీ, రైలు, కలెక్టరేట్ తెచ్చింది కేసీఆర్ గారు.**

**- గణపురం ఎండిపోయింది. పదేళ్లు నీళ్లు పారించినం.. నేడు కాంగ్రెస్ పుణ్యమా అని క్రాప్ హాలిడే వచ్చింది.**







వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )
దశాబ్దాల మెదక్ జిల్లా కలను సాకారం చేసి, అభివృద్ధి పథంలో నడిపించింది కేసీఆర్ గారైతే.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్ ను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు గారి సమక్షంలో బీఆర?స్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా మెదక్ జిల్లా గురించి కాంగ్రెస్ పార్టీ ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్ గారు మాట ఇచ్చి, మెదక్ ను జిల్లాగా చేసి చూపించారు.ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం.కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా..ఇవన్నీ బీఆర?స్ హయాంలోనే వచ్చాయి. మెదక్ కు రైలు తెచ్చింది, పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరించింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమే.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా?కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చింది. మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు.కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే.. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారు.ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు.నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా??కేసీఆర్ ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.అవ్వతాతలకు రూ. 50 వేల పెన్షన్ బకాయి పడ్డారు.ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 62,500 బాకీ పడ్డారు. మొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చీరలు పంచుతుంటే మహాలక్ష్మి పైసలు ఎప్పుడు ఇస్తావ్ అని మహిళలు నిలదీశారు. ఇంకో మంత్రి వివేక్ చెన్నూరులో పర్యటిస్తుంటే ఈ రోడ్ ఎట్లుంది? వీధి దీపాలు ఇవ్వమని ప్రజలు తిరగబడ్డారు. మధిరలో ఉప ముఖ్యమంత్రి భట్టి గారి మీద మహాలక్ష్మి డబ్బులు ఎప్పుడు ఇస్తారని మహిళలు తిరగబడ్డారు. హైదరాబాదులో తిరుగుతున్న పొన్నం ప్రభాకర్ ను నిలదీశారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు నాపై, కేటీఆర్ గారిపై సిట్ నోటీసులు ఇస్తున్నారు. కేటీఆర్ గారు ఒకవైపు గట్టిగా నిలదీస్తున్నారు మరోవైపు నేనూ నిలదీస్తున్న. సమాధా నాలు లేక సిట్ నోటీసులు పంపిస్తుంది రేవంత్ రెడ్డి సర్కారు. ప్రశ్నిస్తున్నందుకు ప్రేమ లేఖలాగా సిట్ నోటీసులు పంపిస్తున్నాడు.. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డ నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాము..మహాలక్ష్మి ఇచ్చేదాకా అడుగుతాం. రైతు రుణమాఫీ అయ్యేదాకా అడుగుతం. అవ్వాతాతలకు 4000 ఇచ్చేదాకా అడుగుతాం. తులం బంగారం ఇచ్చేదాకా అడుగుతూనే ఉంటాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రీఎంబర్స్మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంటపడుతూనే ఉంటాం. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా, నువ్వు ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నిన్ను వదిలిపెట్టం. మెదక్ లో కాంగ్రెస్ కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనమే రద్దు చేసుకోవడం. మన కంటిని మనమే పొడుచుకున్నట్టు. రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను రద్దు చేసే కుట్ర చేస్తున్నారు. మెదక్ జిల్లా జిల్లాగానే ఉండాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా రాబోయే ఎన్నికల్లో బీఆరస్ ను గెలిపించాలి. కాంగ్రెస్‌చిత్తుగాఓడించి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలి.

# భక్తుల కష్టాలు పట్టించుకోని పాలకులపై ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం

**- గట్టు మైసమ్మ జాతర పనుల పరిశీలన**







ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కీసర మండలం ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర సందర్భంగా ఘట్కేసర్ అధ్యక్షుడు కుమ్మిడి మైపాల్ రెడ్డి తో కలిసి మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి జాతరకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు కల్పిస్తున్న వసతులపై ఆలయ ఈవో ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయితే, లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో రెగ్యులర్ టాయిలెట్స్ నిర్మాణానికి స్థలం లేదని అధికారులు చెబుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “స్థలం లేదనడం బాధ్యతారాహిత్యం. భక్తుల అవసరాలు పట్టించుకోకుండా చేతులు దులుపుకోవడం సరైంది కాదు” అంటూ మండిపడ్డారు.అలాగే, కొండపైకి వెళ్లేందుకు, కిందికి దిగేందుకు సరైన మెట్లు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత పాలకులు గుడి అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకున్నారని, కానీ కనీస మౌలిక వసతులు, సీసీ రోడ్డు కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని విమర్శించారు.“భక్తుల సౌకర్యాలే మా ప్రథమ ప్రాధాన్యం. అమ్మవారి గుడి భూమిని ఎవరైనా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే, అమ్మవారే చూస్తారు. పవిత్ర భూములపై కన్నేయడం శుభకరం కాదు’’ అని హెచ్చరించారు.జాతర నిర్వహణలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని, భక్తులకు అవసరమైన అన్ని వసతులు తక్షణమే కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసాలకు తగ్గట్టుగా గట్టు మైసమ్మ ఆలయ అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కట్ట మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, ప్రసాద్,బాలు యాదవ్, గుండె నరేష్,పాల్గొన్నారు.

# నాగారం లో అరైవ్ - అలైవ్ 2026 కార్యక్రమం

**- కీసర సి ఐ ఆంజనేయులు**






కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో నేషనల్ మార్ట్ లో ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మక “అరైవ్ అలైవ్ - 2026” ప్రాజెక్టు మరియు డీజీపీ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర స్థాయిరోడ్డు ప్రమాదాలను నివారించి కీసర పోలీస్ వారిచే విస్తృత కార్యక్రమం లొ భాగంగా, ప్రజల్లో రోడ్డు భద్రతపై సామూహిక అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026. లో భాగంగా డే--7 కార్యక్రమం ను నేషనల్ మార్ట్, నాగారం నందు కీసర పోలీస్ స్టేషన్ ఇన్?స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ శ్రీ శివ శంకర్, కీసర పి యస్ ఎస్?ఐ హరిప్రసాద్ లు నిర్వహించినారు. షాపింగ్?కు వచ్చిన ప్రజలు, వ్యాపారస్తులు, వాహనదారులు, కుటుంబ సభ్యులు, దుకాణదారులు, వెండర్లు మరియు సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన, హెల్మెట్, సీట్?బెల్ట్ వినియోగం మరియు పాదచారుల సురక్షిత ప్రవర్తనను ప్రోత్సహించడం, మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, తప్పు మార్గాల్లో డ్రైవింగ్?ను నిరోధించడం, పాదచారుల భద్రత మరియు జీబ్రా క్రాసింగ్ వినియోగంపై, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే నిజ జీవిత నష్టాలను గురించి వివరించినారు. అలాగే, 112 -- ఉచిత 24ఇ7 అత్యవసర సేవల నంబర్, ప్రమాదం జరిగిన వెంటనే “గోల్డెన్ అవర్” ప్రాముఖ్యత, గుడ్ సమారిటన్ చట్టంపై అవగాహన, హిట్ అండ్ రన్ కేసుల్లో మోటార్ వాహన ప్రమాద పరిహార పథకం / బాధిత పరిహార పథకం వివరాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లొ ప్రజలు తమ సందేహాలను వ్యక్తం చేయగా, పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు, జరిమానాలు, సురక్షిత డ్రైవింగ్ విధానాలు, అత్యవసర సహాయం మరియు ప్రమాద నివేదిక విధానాలపై స్పష్టత ఇచ్చారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం “అరైవ్– అలైవ్.ఎవ్రీ ట్రిప్ – ఎవ్రీ టైం”” లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కీసర ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి పిలుపునిచ్చారు.

# ఐఐటీ హైదరాబాద్‌లో విజ్ఞాన భాండాగారం



**హైదరాబాద్:** పుస్తకాలు మన అభివృద్ధికి ప్రముఖ పాత్ర పోషిస్తాయి. అందుకే వాటిని భద్రపరుచుకోవడం చాలా అవసరం. ఈ పుస్తక జ్ఞానాన్ని భద్రపరచటానికి కొన్ని వందల సంవత్సరాలుగా ఎన్నో గ్రంథాలయాలు కీలకంగా వ్యవహరించాయి. అయితే నేటి తరం పిల్లలకు పుస్తకాలపై శ్రద్ధ చాలా తక్కువ. ఈ మధ్య కాలంలో ఏదైనా విషయాలను తెలుసుకోవాలంటే సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ వంటి వాటిపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. కానీ ఈ జనరేషన్‌లో ఎంతో మంది గ్రంథాలయానికి వెళ్లి చదువుకోడానికి ఇష్ట పడుతున్నారు. కానీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ విభాగానికి చెందిన లైబ్రరీలోకి వెళ్తే మళ్లీ బయటకి రావాలని అనిపించదు. అక్కడ అంత విశాలంగా ఉంటుంది. మనకు కావల్సిన అన్ని సదుపాయాలు అక్కడే ఉన్నాయి. సాంకేతికతకు అద్భుత నిదర్శనంగా : అది కేవలం గ్రంథాలయం కాదు. అత్యాధునిక నిర్మాణ శైలితో కూడిన భవనం ఇది. ఇక్కడ సాంకేతి కతకు అద్భుత నిదర్శనం, విద్యాసంస్థలతో పాటు ఇతర ప్రాంతా ల్లో గ్రంథాల యాలంటే 2-3 అంతస్తులతో నిర్మాణాలుంటాయి. అంతేకాదు నిర్దేశించిన గదులలో ర్యాక్?లు, బీరువాల్లో పుస్తకాలను అమర్చారు. పాఠకులు చదువుకునేందుకు వీలుగా కుర్చీలు, బెంచీలు అమర్చుతారు. ఈ కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో మాత్రం జపాన్‌కు చెందిన టోక్యో యూనివర్సిటీ ప్రొఫెసర్‌వై.ఖవాజీ సహకారంతో దిగుడు బావుల నిర్మాణాన్ని పోలిన విధంగా లైబ్రరీని నిర్మించారు.కియోస్క్‌లో పుస్తకాలు వెతుకుతున్న విద్యార్థిని అంతస్తుల్లో హాళ్లు, దిగుడు బావి మధ్యలో పుస్తకాలు : ఈ గ్రంథాలయంలో దిగుడు బావి మధ్యలో పుస్తకాలు అమర్చారు. చుట్టూ అంతస్తుల వారీగా గదులు ఉండేలా ఈ భవనాన్ని మోడ్రన్? టెక్నాలజీని వినియోగించి నిర్మాణం చేశారు. పుస్తకాల అర చుట్టూ ఉండే అంతస్తుల్లో విద్యార్థులు కూర్చుని చదువుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ భవనం జిం3గా ఉండే ఈ గ్రంథాలయంలో అధ్యాపకులు, విద్యార్థులు ఇతర పేరొందిన ఐఐటీలతో పాటు విదేశాలలోని విద్యా సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించే సాంకేతికత అందుబాటులో ఉంది. అంతేకాదు ఇ-పుస్తకాలను చదువుకునేందుకు ఇంటర్నెట్‌తో కూడిన డిజిటల్ రూమ్స్‌ను సమకూర్చారు. అత్యాధునిక సెమినార్? హాళ్లు ఉన్నాయి.సూర్య కిరణాలు ప్రసరించేలా : ఈ గ్రంథాలయం దిగుడుబావి నమూనాలో నాలెడ్జ్ వెల్‌ను ప్రామాణికంగా తీసుకుని ఈ భవనాన్ని నిర్మిం చారు. బయట సూర్యకిరణాలు అన్ని అంతస్తుల్లో కి ప్రసరిం పజేయడం ద్వారా కరెంట్ బిల్లు తగ్గనుంది. అయితే ప్రస్తుతం ఈ లైబ్రరీలో 36 విదేశీ భాషలకు చెందిన 50 వేల సాధారణ పుస్తకాలు, 3.50 లక్షల ఇ-పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

# మేడారం ఎఫెక్ట్ బెల్లం కొనుగోళ్లు ముమ్మరం

- సమ్మక్క-సారలమ్మ జాతరకు సిద్ధమవుతున్న భక్తులు



**వెంకటాపూర్(ములుగు):** గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ() వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు.ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం(బంగారం) కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి.చక్కెర కిలో రూ.43కు లభిస్తుంది. బెల్లం పంచిపెట్టని వారు కొందరు చక్కెరను కూడా పంచిపెడుతున్నారు. మహాజాతర సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఈ సీజన్?లో బెల్లం, చక్కెర, మేకలు, కోళ్లు, మద్యం, వాహనాల అద్దెలు, కొబ్బరికాయలు, తదితర వ్యాపారాలపై దాదాపు రూ.20కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు అంచనావేస్తున్నారు.

# మేడారం వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య ఉంటుందని హెలికాప్టర్



**మేడారం:** మేడారం మహాజాతరకు ఎంతో ఘన చరిత్ర ఉంది. జాతర మొదలు కాకముందే నెల రోజుల నుంచి భక్తులు మేడారానికి బయలుదేరుతారు. అమ్మవార్లను దర్శించుకొని. అక్కడి అందా లను ఆస్వాదిస్తుంటారు. అయితే.. మహాజాతర దగ్గర పడుతున్నా కొద్దీ.. అక్కడకు వెళ్లాలంటే చాలా మంది ట్రాఫిక్ సమస్య ఉంటు ందని భయపడుతుంటారు. అలాంటి ట్రాఫిక్ సమస్యతో ఇబ్బం దులు లేకుండా.. ప్రభుత్వం ఓ అద్భుత సౌకర్యాన్ని ప్రవేశపె ట్టింది. అదే హెలికాప్టర్‌లో ప్రయాణం. తెలం గాణ కుంభ మేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర భక్తుల కోసం ప్రభుత్వం సరికొత్త సౌకర్యాన్ని అందు బాటులోకి తెచ్చింది. గగనతలం నుంచి జాతర అందాలను వీక్షించేందుకు.. వేగంగా మేడారం చేరుకునేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలు గురువారం (జనవరి 22) నుంచి ప్రారంభ మయ్యాయి. తెలం గాణ పర్యాటక శాఖ, తుంబి ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా ఈ సేవలను అందిస్తున్నాయి.హెలికాప్టర్ సేవల వివరాలు.భక్తుల అవసరాలకు అనుగుణంగా రెండు రకాల సర్వీసులను అధికా రులు ఏర్పాటు చేశారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నుంచి మేడారం వరకు నేరుగా వెళ్లాలనుకునే వారికి ప్రత్యేక ప్యాకేజీ అందుబాటులో ఉంది. ఇక్కడి నుంచి మేడారం వెళ్లి, తిరిగి రావడానికి (అప్ అండ్ డౌన్) ఒక్కో వ్యక్తికి రూ. 35,999 ఛార్జీగా నిర్ణయించారు. ఒక వేళ మీరు జనవరి 23వ తేదీ లోపే బుక్ చేసుకుంటే డిస్కౌంట్ పోను రూ.30,999 చెల్లించాల్సి ఉంటుంది.మేడారం పరిసరాల్లో జాతర సందడిని ఆకాశం నుంచి చూడాలనుకునే వారి కోసం జాయ్ రైడ్స్ నిర్వహిస్తున్నారు. మేడారం సమీపంలోని పడిగాపూర్ వద్ద ఉన్న హెలిప్యాడ్ నుంచి ఈ సర్వీసులు మొదలవుతాయి. సుమారు 6 నుంచి 7 నిమిషాల పాటు సాగే ఈ విహారానికి ఒక్కొక్కరికి రూ. 4,800 వసూలు చేస్తారు. జనవరి 28 నుంచి అసలు ఘట్టం..జనవరి 28 నుంచి మహాజాతర అసలు ఘట్టం మొదలుకానున్నప్పటికీ.. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారం ముందుగానే ఈ సేవలను ప్రారంభించారు. జనవరి 31 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్లు అందుబాటులో ఉంటాయి. తాడ్వాయి మండలం ఎలుబాక మీదుగా సాగే ఈ ప్రయాణం భక్తులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది.మరిన్ని వివరాలు లేదా బుకింగ్ కోసం భక్తులు 8530004309 లేదా 9676320139 నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు సూచించారు. రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా.. సమయం ఆదా చేసుకుని వనదేవతలను దర్శించుకోవాలనుకునే వారికి ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి.

# ఐదేళ్ల బాలుడిపై వీధి కుక్క దాడి



**హైదరాబాద్:** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదేళ్ల బాలుడిపై ఓ వీధి కుక్క దాడి చేసింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ దాడి ఘటనా సంబంధిత దృశ్యాలు సమీపంలోని సీసీటీవీలో రికార్డయ్యాయి. ఈ వీడియోలో.. బాలుడు నడుచుకుంటూ వస్తుండగా.. అటుగా వచ్చిన ఓ శునకం అకస్మాత్తుగా దాడి చేసింది. భయంతో ఆ బాలుడు బిగ్గరగా కేకలు వేయగా.. స్థానికులు అక్కడకు చేరుకుని ఆ కుక్కను తరిమికొట్టారు. అప్పటికే బాలుడి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆ చిన్నారిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై సూరారం ప్రాంతవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వీధుల్లో కుక్కల సమస్య ఉందని, ఒంటరిగా పిల్లలు బయటకు వెళితే కుక్కలు దాడులు చేస్తున్నాయన్నారు. పిల్లలే కాదు.. పెద్దలపై కూడా దాడులకు పాల్పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి గాజుల రామారం సర్కిల్ అధికారులకు గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇంకా తేలని టీజీపీఎస్సీ గ్రూప్ 1 వివాదం హైకోర్టు తీర్పు మళ్లీ వాయిదా



**హైదరాబాద్, జనవరి 22:** తెలంగాణ రాష్ట్ర గ్రూప్ 1 నియామకాలకు సంబంధించి హైకోర్టు తీర్పు మళ్లీ వాయిదా పడింది. తీర్పు కాపీ సిద్ధం కాలేదని, ఫిబ్రవరి 5న తుది తీర్పు వెల్లడించనున్నట్లు గురువారం (జనవరి 22) డివిజన్ బెంచ్ వెల్లడించింది. టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై టీజీపీఎస్సీతో పాటు, గ్రూప్ 1 పోస్టులకు ఎంపికైన పలువురు అభ్యర్థులు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఆ అప్పీళ్లను విచారన జరిపిన ధర్మాసనం స్టే ఎత్తి వేసింది. గతంలోనే విచారణ పూర్తి చేసింది కూడా. నియామకాలు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని విచారణ సమయంలో తెలిపింది. అనేక మలుపులు తిరిగిన గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్‌లో ఇప్పటికే నియామకాలు కూడా పూర్తయ్యాయి. మొత్తం 562 మందికి రేవంత్ సర్కార్ నియామక పత్రాలు సైతం అందజేసింది. దీనిపై తీర్పు వెలువడాల్సి ఉండగా.. ఫిబ్రవరి 5వ తేదీకి అది వాయిదా పడింది.అసలేం జరిగిందంటే?టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని, తిరిగి మూల్యాంకనం చేయాలని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటీషన్లు వేశారు. విచారణ జరిపిన సింగిల్ బెంచ్ పారదర్శకత లోపించిందన్న కారణంతో గ్రూప్ 1 మార్కుల తుది జాబితా, జనరల్ ర్యాంకులను రద్దు చేసింది. ఫలితాలు రద్దుచేసి, తిరిగి మూల్యాంకనం చేయాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. జవాబుపత్రాలను పునర్ మూల్యాంకనం చేయలేనిపక్షంలో మళ్లీ పరీక్షలు నిర్వహించాలని సింగిల్ జడ్జి తీర్పు వెలువరించింది. అయితే ఆ తీర్పును సవాలు చేస్తూ టీజీపీఎస్సీతోపాటు, ఇప్పటికే గ్రూప్ 1 నియామక పత్రాలు అందుకున్న పలువురు హైకోర్టు డివిజన్? బెంచ్?ను ఆశ్రయించారు. ఈ అప్పీళ్లపై హైకోర్టు గతంలోనే విచారణ పూర్తి చేసి, తీర్పు రిజర్వ్? చేసింది. గురువారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. అది మళ్లీ ఫిబ్రవరి 5కి వాయిదా పడింది.

# ఆర్టీసీలో యూనియన్లను అనుమతించి ఎన్నికలు నిర్వహించాలి



**నల్లగొండ:** ఆర్టీసీలో యూనియన్లు అనుమతించి ఎన్నికలు నిర్వహించాలని, విద్యుత్ బస్సుల విధానంలో ఆర్టీసీకి అవకాశం కల్పించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో గౌరవాధ్యక్షుడు, సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షుడు కందుల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిపోలో డిమాండ్స్ డేలో భాగంగా బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీజీఎసర్టీసీలో యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికలు జరపా లన్నారు. కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బస్ ల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకు అవకాశం కల్పించాల?న్నారు. ప్రజలు, ఆర్టీసీపై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్లు 2025 ఉప సంహరించుకోవాలని కోరారు. రిటైర్డ్? అయిన వారికి రావాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, ఎం వి యాక్ట్ 2019 లో సవరణలు చేయాలని కోరారు.2021, 2025 వేతన ఒప్పందాలను చేయాలని. 2017 వేతనాల ఆధారంగా అలవెన్సులు పెంచాలని విజ్ఞప్తి చేశారు. స్కీమ్ లలో రిక్రూట్?మెంట్ అయిన పిల్లలకు ఆర్టీసీలో వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, హైర్ పింఛన్ వసతులకు సంబంధించిన డిమాండ్ లెటర్ రాక కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని బస్ భవన్?లో వీరి సమస్యలను ఆర్టీసీ అధికారులు పరిష్కరించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాల నుండి రిటైర్డ్? ఉద్యోగులకు పింఛన్ డబ్బులు రాక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు వ్యవస్థలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. కార్మికులకు ఎప్పుడు అడిగినా కూడా లీవులు ఇవ్వడం లేదన్నారు.

# ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డా నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాం



మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సమక్షంలో బీఆర్‌స్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రజలు ప్రశ్నిస్తున్నారని డైవర్షన్ టాక్టిక్స్ చేస్తున్నాడు. నిన్న నాకు నోటీసులు ఇచ్చిండు.. నేడు కేటీఆర్‌కు ఇచ్చిండన్నారు.కేటీఆర్ ఒకవైపు నుంచి నిలదీస్తుండు.. ఇంకోవైపు నుంచి నేను అడుగుతనే ఉన్నా. సమాధానాల్లేవ్.. నీ బొగ్గు కుంభకోణంలో నీ బావమరిదికే నువ్వు సాయం చేసినవ్ నీ సంగతి ఏందంటే.. దాని మీద సమాధానం లేదు. సిట్ నోటీసులు పంపుతుండు. భయపడుతమనుకుంటున్నవా..? నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డా నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామని హరీశ్ రావు స్పష్టం చేశారు.మహాలక్ష్మి ఇచ్చే దాకా అడుగుతాం. రైతు రుణమాఫీ అడుగుతాం. నువ్వు అవ్వా తాతలకు రూ.4వేలు ఇచ్చేదాకా అడుగుతం. నువ్వు తులం బంగారం ఇచ్చే దాకా అడుగుతనే ఉంటం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంట పడుతూనే ఉంటం. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నీ వెంటనే పడ్తమని హరీశ్ రావు హెచ్చరించారు.మనం మున్సిపల్ ఎన్నికల్లో పనిచేసుకోవద్దు. ఈ సిట్ నోటీసులు ఇచ్చి దాని చుట్టూ తిరగాలే. నీ బావమరిది బొగ్గు కుంభకోణం భయటకు రావొద్దు. ఈ సిట్ నోటీసులమీద డైవర్షన్ పాలిటిక్స్ చేయాలే. ఈ డ్రామాలు నడవవు.. జనాలకు అన్నీ అర్థమైపోయినయి. నువ్వు ప్రజలను మోసం చేసినవని హరీశ్ రావు మండిపడ్డారు.మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా..?ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా గురించి ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్ మాట ఇచ్చి, మెదక్‌ను జిల్లాగా చేసి చూపించారని హరీశ్ రావు అన్నారు. . ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం. కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా.. ఇవన్నీ బీఆరస్ హయాంలోనే వచ్చాన్నారు.మెదక్‌కు రైలు తెచ్చింది. పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరి ంచింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపిం చగలరా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చింది. మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు.కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే.. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా అని హరీశ్ రావు మండిపడ్డారు.

# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

**నాగర్ కర్నూల్ :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని 12, 13 వార్డులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలు బొడ్రాయి, పోచమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయా వార్డుల పరిధిలోని కాలనీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత త్రాగునీటి సమస్య ఏర్పడిందని స్థానికులు వివరించారు. 420 హామీలు , 6 గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వార్డులలో ప్రచారం చేయడానికి వచ్చినప్పుడు సమస్యలపై నిలదీయాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి మరో కీలక రైలు సౌకర్యం అందుబా టులోకి రానుంది. ఇప్పటికే చర్లపల్లి--ముజఫర్‌పూర్ మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా, ఇప్పుడు చర్లపల్లి (హైదరాబాద్) తిరువనంతపురం మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం కానుంది. ఇది తెలంగాణకు రెండో అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ కావడం విశేషం. ఈ రైలును 2026 జనవరి 23న ప్రధాని నరేంద్ర మోదీ కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు. అదే రోజున దేశవ్యాప్తంగా నాలుగు అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ రైళ్లను ప్రధాని ప్రారంభించనున్నారు. అందులో ఒకటి తెలంగాణకు కేటాయించబడడం రాష్ట్రానికి ప్రాధాన్యత పెరిగినట్టుగా భావిస్తున్నారు.ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వారానికి ఒకసారి సర్వీసు అందిస్తుంది. రైలు నంబర్ 17041 ప్రతి మంగళవారం ఉదయం 7:15 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి, మరుసటి రోజు బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు తిరువనంతపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 17042 ప్రతి బుధవారం సాయంత్రం 5:30 గంటలకు తిరువనంతపురం నుంచి బయలుదేరి, గురువారం రాత్రి 11:30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.ఈ రైలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తుంది. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లలో ఆగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, నెల్లూరు, ఒంగోలు వంటి ప్రధాన కేంద్రాలు, తమిళనాడులో కోయంబత్తూర్, సేలం, ఎరోడ్, కాట్పాడి.. కేరళలో పాలక్కాడు, త్రిశూర్, ఎర్నాకులం, కొట్టాయం, , వర్కల మీదుగా తిరువనంతపురానికి చేరుకుంటుంది.

# చరిత్ర సృష్టించిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు




భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ పతకాల విజేత పూసర్ల వెంకట సింధు చరిత్ర సృష్టించింది. కెరీర్ లో 500 మ్యాచుల్లో(500 విజయం సొంతం చేసుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ ురాలిగా సింధు రికార్డు క్రియేట్ చేసింది. అలానే ప్రపంచంలో ఆరో మహిళా షట్లర్ గా సింధు చరిత్రకెక్కింది. తాజాగా ఇండోనేషియా మాస్టర్స్-2026 టోర్నమెంట్లో ఈ 500 విజయాల మైలు రాయిని అందుకుంది. ఇండోనేషియా మాస్టర్స్-2026 టోర్నీలో భాగంగా ప్రిక్వార్టర్? ఫైనల్లో డెన్మార్క్ షట్లర్?ఫో లినే హోజ్మార్క్ జేర్ఫీల్డ్ను 21-19, 21-18 తేడాతో ఓడించింది. నలభై మూడు నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్లో సింధు ఘన విజయం సాధించి.. క్వార్టర్ ఫైనల్కు దూసుకువె ళ్లింది.ఇండోనేషియా మాస్టర్స్?(లో ప్రిక్వార్టర్ ఫైనల్లో సూపర్ విక్టరీ సాధించిన సింధు.. క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నెం.4వ స్థానంలో ఉన్న చైనాకు చెందిన చెన్ యూ ఫీ రూపంలో గట్టి పోటీ ఎదుర్కోనుంది. వీరిద్దరు ఇప్పటి వరకు పదమూడు సార్లు ముఖాముఖి తలపడగా చెన్ 7, సింధు 6 సార్లు విజయం సాధించారు. చివరగా 2019లో చెన్ను సింధు ఓడించింది. తన తదుపరి మ్యాచులో చెన్ పై విజయం సాధించి.భారత స్టార్? షట్లర్? పీవీ సింధు చరిత్ర సృష్టించింది. కెరీర్?లో 500 మ్యాచుల్లో విజయం సొంతం చేసుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా సింధు రికార్డు క్రియేట్ చేసింది.. తన రికార్డును మెరుగుపర్చుకోవాలని సింధు ఆసక్తిగా ఎదురు చూస్తోంది. మరోవైపు ఇదే టోర్నీలో లక్ష్య సేన్? సైతం క్వార్టర్? ఫైనల్?కు చేరాడు. అరగంటకు సాగిన పోరులో హాంకాంగ్? షట్లర్? జేసన్? గునావన్పై 21-20, 21-11 తేడాతో గెలిచి లక్ష్య సేన్? ముందుడుగు వేశాడు.

# క్రెడిట్ కార్డులకు కాలం చెల్లిందా




మన దేశంలో డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగిపోయాయి. ఇదంతా ఖూ× వల్లే సాధ్యం అయింది. అతి తక్కువ కాలంలో మన దేశ ప్రజలు డిజిటల్ చెల్లింపులకు అలవాటు పడిపోయారు. ఖూ×తో వారికి ఎంతో ప్రయోజనం కూడా పొందుతున్నారు. చిన్న రుణాలు ద్వారా సులభంగా లభిస్తాయి. వాటిని తిరిగి పొందే పద్ధతి సరళమైనది కాబట్టి, క్రెడిట్ కార్డ్?ల అవసరం ఉండదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.క్రెడిట్ కార్డులు వినియోగదారులకు చిన్న రుణాలకు ఒకటి లేదా ఒకటిన్నర నెలల తగ్గింపును ఇస్తాయి. ఆ తర్వాత ఒకటిన్నర నెలల వడ్డీ వసూలు చేయడం ప్రారంభమవుతుంది. ఈ మొత్తాన్ని కాంపౌండ్ వడ్డీతో తిరిగి పొందుతారు. బ్యాంకులు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (చీూజ×) మధ్య చర్చలు విజయవంతమైతే, ఇప్పుడు పై రుణాలు సులభంగా లభిస్తాయి. పరిమిత కాలానికి ఈ రుణంపై వడ్డీ ఉండదు. ఈ ఫీచర్లు క్రెడిట్ కార్డ్ కంపెనీల మాదిరిగానే ఉన్నందున, కస్టమర్లకు పెద్ద మద్దతుగా ఉంటుంది. ప్రస్తుతం కొన్ని ప్లాట్ఫారమ్లు కొన్ని బ్యాంకుల సహకారంతో ఖీణలపై క్రెడిట్ కార్డులను లేదా ఇతర పెట్టుబడులపై క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. ఇప్పుడు ఈ ప్లాట్ఫారమ్ ద్వారా రుణం పొందే సౌకర్యం అందుబాటులో ఉంటే, క్రెడిట్ కార్డుల అవసరం తగ్గుతుంది.కొత్త ప్లాన్ ప్రకారం.. క్రెడిట్ లైన్కు ఇప్పుడు క్రెడిట్ కార్డ్ లాగా గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఈ కాలంలో కస్టమర్ ఎటువంటి వడ్డీని చెల్లించాల్సిన అవసరం లేదు. బదులుగా కస్టమర్ ఈ మొత్తాన్ని ఒక నిర్దిష్ట వ్యవధిలోపు తిరిగి చెల్లించాలి. అంటే ఈ క్రెడిట్ లైన్ క్రెడిట్ కార్డ్ లాగా ఉపయోగించబడుతుంది. అంటే కస్టమర్లు క్రెడిట్ లైన్ ఆధారంగా బిల్లులు లేదా ఇతర వస్తువులపై ఖర్చు చేయవచ్చు. ఈ మొత్తాన్ని కొంత కాలం పాటు ఉపయోగించవచ్చు. ఆ మొత్తంపై వడ్డీ ఉండదు. ఈ మొత్తాన్ని తిరిగి ఇవ్వవచ్చు. వారు దానిపై ప్రత్యేక లేదా అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. కొన్ని బ్యాంకులు ఇప్పటికే ఈ సౌకర్యాన్ని ప్రారంభించాయి. యెస్ బ్యాంక్ ఖూ× క్రెడిట్ లైన్?లో 45 రోజుల వరకు వడ్డీ లేకుండా తిరిగి చెల్లించే సౌకర్యాన్ని అందించింది. సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన కస్టమర్లకు 30 రోజుల వరకు వడ్డీ లేని వ్యవధిని కూడా అందించింది. కొన్ని బ్యాంకులు ఫిక్స్?డ్ డిపాజిట్?గా పెద్ద మొత్తాన్ని అందించడం ప్రారంభించాయి.

# ఎందుకు ఆడించట్లేదో చెప్పాలి అప్పుడు నేను అలానే చేశా



టీమండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ జట్టు ఎంపిక విషయంపై కీలక కామెంట్స్ చేశాడు. జట్టు ఎంపికలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టమైన విషయమని అన్నాడు. అయితే ఒక ఆటగాడిని మ్యాచ్లో ఆడించకుండా, ఎందుకు పక్కన పెట్టామో అతడికి వివరించాల్సిన అవసరం ఉందని రోహిత్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. వచ్చే నెలలో భారత్- శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్కప్నకు రోహిత్ బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో పలు విషయాలు షేర్ చేసుకున్నాడు.'జట్టును ఎంపిక చేసే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది. ఈ క్రమంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కెప్టెన్కు ఇది అత్యంత అత్యంత క్లిష్టమైన అంశం. జట్టు ఎంపికలో అందరినీ సంతృప్తి పర్చలేము. అయితే ఎందుకు పక్కన పెట్టామో మాత్రం ఆటగాడికి వివరంగా చెప్పడం అనేది ముఖ్యం. 2022 ఆసియా కప్, టీ20వరల్డ్కప్ టోర్నీల్లో శ్రేయస్ అయ్యర్ను కాదని బౌలింగ్ చేయగలిగే దీపక్ హుడాను తీసుకున్నాం. టీమ్ బ్యాలెన్స్గా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేను, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్? స్వయంగా అయ్యర్?కు తెలియజేశాం''ఇక 2023 వన్డే వరల్డ్కప్ టోర్నమెంట్లో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో పేసర్ మహ్మద్? సిరాజ్?కు కూడా ఇదే మాదిరిగా వివరించి చెప్పాం. రానున్న టీ20 ప్రపంచ కప్లో టీమండియా సత్తా చాటుతుందనే నమ్మకం ఉంది. టీమ్?లో 80 నుంచి 90 శాతం మంది ఆటగాళ్లు గత రెండేళ్లుగా కలిసే ఆడుతున్నారు. టీమ్ యావరేజ్ వయసు 25 ఏళ్లు ఉండటం కూడా కలిసొచ్చే అంశమే' అని రోహిత్ శర్మ తెలిపాడు.అలాగే రోహిత్ తన కెరీర్లో తొలిసారి టీ20 ప్రపంచకప్లో ఆడడం లేదు. 2007లో ప్రారంభమైన ఈ పొట్టి కప్ టోర్నీ ప్రతీ ఎడిషన్లో రోహిత్ ఆడాడు. అయితే టీ20 ఫార్మాట్రు రిటైర్మెంట్ ప్రకటించడంతో హిట్మ్యాన్ ఈసారి పొట్టికపకు దూరమైయ్యాడు. దీంతో తొలిసారిగా ఈ టోర్నమెంట్?ను ఇంటి నుంచి చూడబోతుండడం తనకు వింత అనుభవమని రోహిత్ అన్నాడు. 'నా కెరీర్?లో ఇప్పటి వరకు జరిగిన ప్రతి టీ20 వరల్డ్కప్ ఎడిషన్లో నేను ఆడాను. కానీ, ఇప్పుుడు తొలిసారి ఇంటి నుంచి వరల్డ్?కప్? మ్యాచ్?లు చూడనుండటం వింతగా అనిపిస్తుంది. ఒకవేళ స్టేడియానికి వెళ్లి చూసినా కూడా, అది గతంలో మాదిరిగా ఉండదు. ఇదొక కొత్త అనుభూతిని ఇస్తుంది' అని రోహిత్ అన్నాడు.కాగా, వచ్చే నెల 07న భారత్- శ్రీలంక సంయుక్త వేదికలుగా టీ20 వరల్డ్కప్ ప్రారంభం కానుంది. ఇందులో భారత్ గ్రూప్ ాలో ఉంది. లీగ్ స్టేజ్?లో నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ, పాకిస్థాన్తో తలపడనుంది. ఇందులో మూడు మ్యాచ్?లు భారత్?లోనే జరగనున్నాయి. పాకిస్థాన్?తో మాత్రం కొలంబో వేదికగా ఆడనుంది.

## ఆడాలా వద్దా ఐసీసీ గడువుతో టెన్షన్లో బంగ్లాదేశ్




టీ20 ప్రపంచకప్ 2026 మరికొద్ది రోజుల్లో మొదలుకానుంది. అయితే, ఐసీసీ, బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న సందిగ్ధం మాత్రం ఇంకా తగ్గలేదు. ఈ వివాదానికి నేడు తేలనుంది. బంగ్లాదేశ్ క్రికెట్? భవిష్యత్తు కూడా ఈ నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ప్రభుత్వం తమ జట్టును టీ20 ప్రపంచ కప్?లో ఆడేందుకు భారతదేశానికి పంపాలా వద్దా అని తేల్చుకునే పడిలో పడ్డాయి. బంగ్లాదేశ్ మొండి వైఖరితో ఉంటే, టీ20 ప్రపంచ కప్ నుంచి మినహాయించాలని ఐసీసీ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈ రెండు నిర్ణయాలలో ఏది అమలవుతుందో నేటితో తెలవనుంది. అయితే, ఆ నిర్ణయం ముందు బంగ్లాదేశ్లో కొంత గందరగోళం నెలకొంది. ఐసీసీతో సమావేశమై 24 గంటల అల్టిమేటం జారీ చేసిన తర్వాత, బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పుడు తాజాగా క్రికెటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసింది.ప్లేయ ర్లతో ప్రభుత్వం కీలక సమావేశం.బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, ఢాకాలోని హోటల్ కాంటినెంటల్?లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు జరగ నుంది. ఈ సమావేశంతో 2026 టీ20 ప్రపంచ కప్లో పాల్గొనాలా వద్దా అనే దానిపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.ఆటగాళ్లతో సమా వేశం దేనికి..026 టీ20 ప్రపంచ కప్?నకు ఎంపికైన క్రికెటర్లతో బంగ్లా దేశ్ ప్రభుత్వం ఎందుకు సమావేశాన్ని షెడ్యూల్ చేసింది ఈ విషయంపై ఆటగాళ్ల అభిప్రాయాలను ప్రభుత్వం వినాలనుకోవడం ఒక కారణం కావొచ్చని అంతా భావిస్తున్నారు. అలాగే, ఇదే సమావేశంలో ప్రభుత్వం తన అభిప్రాయాలను, ఆలోచనలను ఆటగాళ్లతో పంచుకోనుంది. మొత్తంమీద, బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్తో హోటల్ కాంటినెంటల్లో జరగనున్న ఈ సమావేశం ప్రస్తుత సమస్యకు పరిష్కారం కనుగొనే లక్ష్యంతో ఉందని భావిస్తున్నారు.అసాధ్యమైన రికార్డు భయ్యో.. సచిన్ 100 సెంచరీల కంటే డేంజరస్ఆటగాళ్లతో ఈ సమావేశానికి ముందు, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు, డైరెక్టర్లు జనవరి 21 రాత్రి బంగ్లాదేశ్ ప్రభుత్వం నియమించిన క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్తో కూడా సమావేశమయ్యారని కూడా సమాచారం. ఈ సమావేశం సలహాదారుడి ఇంట్లో జరిగింది. మొత్తంమీద, ఐసీసీ చివరి 24 గంటల అల్టిమేటం బంగ్లాదేశ్లో ప్రకంపనలు సృష్టించింది.అంతకు ముందు, వేదికను మార్చాలనే బంగ్లాదేశ్ డిమాండ్పై ఐసీసీ ఓటింగ్ నిర్వహించింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 2-14 తేడాతో ఓడిపోయింది. బంగ్లాదేశ్, పాకిస్తాన్ మాత్రమే బంగ్లాదేశ్కు అనుకూలంగా ఓటు వేసింది. మిగిలిన జట్ల బోర్డులు భారతదేశానికి మద్దతు ఇచ్చాయి. ఆ తర్వాతే ఐసీసీ బంగ్లాదేశ్?కు 24 గంటల అల్టిమేటం ఇచ్చింది. బంగ్లాదేశ్ టీ20 కప్ నుంచి నిష్క్రమిస్తే, స్కాట్లాండ్ టీ20 ప్రపంచ కప్లో ఆడవచ్చు.

# హైదరాబాద్లో పనిచేస్తున్న వారికి బడ్జెట్లో తీపి కబురు




ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ 2026ను ప్రవేశపెట్టనున్నారు. దీంతో లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులు ఒక విషయం గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అదే ఇన్కమ్ ట్యాక్స్ రిలీఫ్. 2025 బడ్జెట్?లో ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను రహితంగా చేయడం ద్వారా మధ్యతరగతికి గుడ్?న్యూస్? చెప్పింది. ఇది ప్రామాణిక తగ్గింపు తర్వాత రూ.12.75 లక్షలకు పెరిగింది. ఇప్పుడు బడ్జెట్ 2026లో కూడా అలాంటి శుభవార్త వస్తుందని అంతా ఆసక్తిగా ఉన్నారు.2026 ఏప్రిల్ 1 నుండి దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ప్రతిపాదిత ఆదాయపు పన్ను చట్టం 2025 అమలులోకి రానుంది. సంక్లిష్టతను తగ్గించడం కొత్త చట్టం లక్ష్యం. 'విక్షిత్ భారత్ 2047' రోడ్ మ్యాప్లో భాగంగా పారదర్శకమైన, సమర్థవంతమైన పన్ను వ్యవస్థను సృష్టించాలనే ప్రభుత్వ దార్శనికతకు ఈ కొత్త చట్టం అనుగుణంగా ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారుబడ్జెట్లో ఈ మార్పులు ఉండొొచ్చు..!ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని డిఫాల్ట్ ఎంపికగా నిరంతరం ప్రోత్సహిస్తోంది. బడ్జెట్ 2026 దీనిని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చు. ప్రస్తుతం రూ.4 లక్షల వరకు ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితి కింద మినహాయింపు పొందింది. పన్ను వ్యవస్థను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి దీనిని రూ.5 లక్షలకు లేదా రూ.6 లక్షలకు పెంచవచ్చని పన్ను నిపుణులు నమ్మకంగా ఉన్నారు. గత సంవత్సరం రాయితీల ద్వారా రూ.12 లక్షల ఆదాయపు పన్ను రహితంగా చేసిన తర్వాత, ఇప్పుడు ఆ స్లాబ్?ను రూ.15 లక్షల వరకు పెంచే అవకాశం ఉందనే ఊహాగానాలు ఉన్నాయి. మధ్యతరగతికి అధిక ఆదాయాన్ని నిర్ధారించడానికి, వినియోగాన్ని పెంచడానికి విస్తృత 5 శాతం, 10 శాతం స్లాబ్లను కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మార్పులు, మెట్రో సిటీ విస్తరణ ప్రతిపాదనలుపన్ను చెల్లింపుదారులు ఉపశమనం ఆశించే మరో రంగం ఇంటి అద్దె భత్యం(హెచ్?ఆర్?ఏ హైజ్ రెంటల్ అలవెన్స్. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఢిల్లీ, ముంబై, కోల్కతా, చెన్నై మాత్రమే లెక్కింపుకు మెట్రో నగరాలుగా అర్హత పొందాయి. దీనివల్ల ఉద్యోగులు ప్రాథమిక జీతంలో 50 శాతం వరకు మినహాయింపును పొందవచ్చు. 2026 బడ్జెట్ ఈ జాబితాను బెంగళూరు, హైదరాబాద్, పూణేలను చేర్చడానికి విస్తరించవచ్చు, దీనివల్ల ఈ అధిక ఖర్చుతో కూడిన నగరాల్లో జీతం పొందే వారికి ప్రయోజనం చేకూరుతుంది. కొత్త పన్ను విధానంలో పరిమిత ప్రయోజనాలను ప్రవేశపెట్టాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది, ప్రస్తుతం అలాంటి మినహాయింపులు అనుమతించబడవు. ను చేర్చడం వల్ల కొత్త వ్యవస్థ వైపు మార్పు వేగవంతం అవుతుందని నిపుణులు వాదిస్తున్నారు.

# బంగారం, వెండి కొనడానికి ఇది సరైన సమయమా



దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు నిరంతరం కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య, వాటి మెరుపు రోజురోజుకూ ఎగబాకుతోంది. ప్రతి పెట్టుబడిదారుడు, సామాన్యుడి మనస్సులో ప్రశ్న ఏమిటంటే, బంగారం, వెండి కొనడానికి ఇది సరైన సమయమా? లేదా వేచి ఉండాలా?. ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే 10 గ్రాములు బంగారం ధర రూ.1,56,600 కొత్త ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. వెండి కూడా మునుపటి అన్ని రికార్డులను బద్దలు కొట్టి కిలోకు రూ.3,45,00కు చేరుకుంది. ఇది హైదరాబాద్?లోని ధర.ప్రత్యక్ష రాబడి పరంగా, బంగారం, వెండి పెట్టుబడిదా రులను ఆశ్చర్యపరిచాయి. డేటా ప్రకారం, సరిగ్గా ఒక సంవత్సరం క్రితం 10 గ్రాముల బంగారం కొనుగోలు చేసిన వ్యక్తి నేడు దాదాపు 80% లాభాన్ని చూశాడు. బ్యాంకు ఫిక్స్డ్ డిపాజిట్లో డబ్బు రెట్టింపు కావడానికి ఏడు నుండి ఎనిమిది సంవత్సరాలు పట్టినప్పటికీ, బంగారం, వెండి కేవలం ఒక సంవత్సరంలోనే రాబడిని అందించాయి. పెద్ద స్టాక్లు కూడా ఇవ్వలేక పోతున్నాయి. అందుకే పెట్టుబడిదారులు విలువైన లోహాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.ఇది కూడా చదవండి: సిల్వర్ మాయాజాలం.. 20 రోజుల్లోనే ధనవంతులను చేసిన వెండి!బడ్జెట్లో ఈ ప్రకటన వస్తే సామాన్యులకు పెద్ద వరమే..అదేంటో తెలుసాధరల పెరుగుదలకు కారణాలు ఏమిటిభారీ పెరుగుదల వెనుక అనేక ప్రధాన అంతర్జాతీయ అంశాలు కారణమని నిపుణులు చెబుతున్నారు. అత్యంత ముఖ్యమైన కారణం గ్రీన్ల్యాండ్ సంక్షోభం, దానితో సంబంధం ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి వాతావ రణాన్ని సృష్టించాయి. యుద్ధ ముప్పు లేదా పెద్ద సంఘర్షణ పెరిగినప్పు డల్లా పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ వంటి ప్రమాదకర పెట్టుబడుల నుండి బంగారం వంటి సురక్షితమైన ఎంపికలకు నిధులను మారుస్తారు. దీనిని సురక్షితమైన స్వర్గ డిమాండ్ అని పిలుస్తారు. ఇది బంగారం ధరలకు బలమైన మద్దతును అందించింది.అదనంగా అమెరికా డాలర్ బలహీనపడటం, జపాన్ ప్రభుత్వ బాండ్ల క్షీణత కూడా బంగారం మెరుపు కు దోహదపడ్డాయి. కరెన్సీలు, బాండ్లు బలహీనపడినప్పుడు పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. ఇంతలో పన్నుల గురించిన ఆందోళనలు, అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధం కూడా మార్కెట్లో భయాన్ని సృష్టించాయి. పెద్ద సంస్థాగత పెట్టుబడిదారులు డిమాండ్?ను స్థిరంగా ఎక్కువగా ఉంచుతూ రిస్క్ తీసుకోవడం కంటే బంగారంలో తమ పెట్టుబడులను పెంచుతున్నారు. కొనాలా లేక వేచి ఉండాలా?వెండి ధర బంగారం కంటే కూడా వేగంగా పెరుగుతోంది. దీనికి పారిశ్రామిక డిమాండ్ ఒక ప్రధాన కారణం. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సర్వర్లు వంటి ఆధునిక రంగాలకు గణనీయమైన మొత్తంలో వెండి అవసరం. డిమాండ్ వేగంగా పెరుగుతోంది. కానీ సరఫరా పరిమితంగా ఉంది. అందుకే వెండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. భవిష్యత్?కు బంధించి ప్రపంచ ఉద్రిక్తతలు, అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలలో ఈ పెరుగుదల ధోరణి కొంతకాలం కొనసాగవచ్చని నిపుణులు భావిస్తున్నా రు. వెండి ధరలు కిలోకు రూ.3.5-4 లక్షలకు చేరుకోవచ్చని, బంగారం ధరలు కూడా మరింత ఎక్కువ స్థాయికి చేరుకోవచ్చని మార్కెట్ వార్తలు వస్తున్నాయి. అయితే పరిస్థితి మెరుగుపడితే లేదా వడ్డీ రేట్లు మారితే ధరలు దిద్దుబాటు లేదా తగ్గుదల కూడా చూడవచ్చని నిపుణులు హెచ్చ రిస్తున్నారు.ఇలాంటి పరిస్థితిలో సాధారణ పెట్టుబడిదారులకు ఎదురయ్యే అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కొనాలా లేక వేచి ఉండాలా అనేది. వివాహాలు లేదా ఇతర ముఖ్యమైన అవసరాల కోసం బంగారం, వెండి కొనుగోలు చేయాల్సిన కుటుంబాలు వారి అవసరాల ఆధారంగా దశలవారీగా కొనుగోళ్లు చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ధరల హెచ్చుతగ్గుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒకేసారి పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టడం కంటే నెమ్మదిగా, ఆలోచనాత్మకంగా పెట్టుబడి పెట్టాలని కూడా పెట్టుబడిదారులకు సలహా ఇస్తున్నారు.

# యాక్షన్ వద్దు కామెడీ సినిమాలే కావాలి



ఇప్పుడు సీన్ మారుతోంది. వెండితెరపై గంభీరమైన ముఖాలు చూసి బోర్ కొట్టిన ప్రేక్షకులకు ఇప్పుడు కావాల్సింది కేవలం వినోదం మాత్రమేనని తాజా ఫలితాలు నిరూపిస్తున్నాయి. ఈ సంక్రాంతికి విడుదలైన సినిమాల సరళిని గమనిస్తే, టాలీవుడ్ మళ్లీ తన మూలాలకు వెళ్తోందని స్పష్టమవుతోంది. మరి ఆ మార్పు ఏంటి? భారీ యాక్షన్ సినిమాల మధ్య నవ్వుల ప్రాముఖ్యత ఎలా పెరుగుతోంది?సంక్రాంతి సినిమాలు.ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన సినిమాలను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం బయటపడింది. ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మినహా మిగిలిన ప్రధాన సినిమాలన్నీ కామెడీని నమ్ముకున్నవే. 'మన శంకరవరప్రసాద్', 'అనగనగ ఒక రాజు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'నారీ నారీ నడుమ మురారి'.. ఇలా ప్రతి సినిమాలోనూ కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి. బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉన్నా, థియేటర్లలో ఆడియన్స్ ఎక్కువగా ఎంజాయ్ చేసింది మాత్రం ఆ వినోదాత్మక సన్నివేశాలనే. ఇది కేవలం ఒక పండగ సీజన్ కోసమే జరిగిందా లేక టాలీవుడ్ ట్రెండ్ నిజంగానే మారుతోందా అనేది ఇప్పుడు హాట్ టాపిక్.యాక్షన్ వద్దు.. వినోదమే ముద్దు.ఇప్పటివరకు ఇండస్ట్రీలో ఒక గట్టి నమ్మకం ఉండేది. కేజీఎఫ్, బాహుబలి, పుష్ప, కాంతార, సలార్ వంటి భారీ యాక్షన్ సినిమాలు వస్తేనే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారని, ఓ మోస్తరు బడ్జెట్ సినిమాలపై ఆసక్తి చూపరని నిర్మాతలు భావించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. భారీ బడ్జెట్ సినిమాల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించడం కంటే, హాయిగా నవ్వుకునేలా ఉండే సినిమాలను ఆదరించడానికి ప్రేక్షకులు మొగ్గు చూపుతున్నారు.నిర్మాతలకు, హీరోలకు మేలు.కామెడీ ట్రెండ్ బలపడితే అది తెలుగు ఇండస్ట్రీకి ఎంతో శుభపరిణామం. భారీ యాక్షన్ సినిమాలకు ఏడాదికి పైగా సమయం పడుతుంది. అదే కామెడీ సినిమాలు అయితే స్టార్ హీరోలు ఏడాదికి రెండు మూడు సినిమాలు చేసే అవకాశం ఉంటుంది. పాన్ ఇండియా హంగులు, గ్రాఫిక్స్ కోసం కోట్లు ఖర్చు చేసే అవసరం ఉండదు. తక్కువ రిస్క్?తో ఎక్కువ లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. కథలో బలం ఉంటే కేవలం నవ్వులతోనే వంద కోట్ల వసూళ్లు సాధించవచ్చని నవీన్ పొలిశెట్టి వంటి హీరోలు నిరూపించారు. టాలీవుడ్?లో కామెడీ ట్రెండ్ పురుడు పోసుకుందని చెప్పడానికి సంక్రాంతి సినిమాలు ఒక చిన్న సూచిక మాత్రమే. రాబోయే నెలల్లో విడుదలయ్యే మరికొన్ని కామెడీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తే, టాలీవుడ్ మళ్లీ వినోదాల స్వర్గధామంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# వెంకటేష్‌తో సినిమా చేయకపోవడానికి కారణం అదే





టాలీవుడ్ నటుడు జగపతి బాబు తన జీవితంలోని సవాళ్లు, డబ్బు పట్ల తన వైఖరి, అలాగే వెంకటేష్?తో సినిమా చేయకపోవడం లాంటి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. డబ్బు అనేది జీవితంలో ఒక భాగం మాత్రమేనని, అది మొత్తంగా జీవితం కాదని అతడు వివరించాడు. డబ్బు పిచ్చి ఒక పెద్ద జబ్బు లాంటిదని.. అది మనుషులను మార్చేస్తుందని పేర్కొన్నాడు.ఎప్పుడూ భౌతిక వస్తువులపై మమకారాన్ని పెంచుకోకూడదని జగపతి బాబు అన్నాడు. ఒకప్పుడు తాను అత్యంత ఖరీదైన ల్యాండ్ క్రూజర్ ప్రాడో కారును ఉపయోగించేవాడినని, దానిపై మమకారాన్ని పెంచుకోకుండా వెంటనే అమ్మేయమని ఆదేశించానని తెలిపాడు. అలాగే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన ఇంటిని అమ్మాల్సి వచ్చినప్పుడు కూడా తాను పెద్దగా బాధపడలేదని చెప్పుకొచ్చాడు. వైజాగ్?లో లెజెండ్ షూటింగ్?లో ఉన్నప్పుడు తన భార్య ఇంటిని ఖాళీ చేసిందని, తనకు ఇల్లు పోయిందనే బాధ ఎప్పుడూ రాలేదన్నాడు. ఇటీవల ఒక వీడియో షూట్ కోసం పాత ఇంటి ముందు నిలబడి, అదొకప్పుడు తన ఇల్లు అని, ఇప్పుడు చిరునామా అదేనని, పేరు మారిందని మాత్రమే చెప్పానని గుర్తు చేసుకున్నాడు.ఆగడు విషయంలో తప్పు జరిగిందక్కడే.. సెకండాఫ్ అలా చేసి ఉంటేఇది చదవండి: టైమ్ చూసి చావుదెబ్బ కొట్టారు కదా భయ్యా.! ఇక టీ20 ప్రపంచకప్, ఐపీఎల్?కు..వెంకటేష్, తాను చిన్ననాటి నుంచి మంచి స్నేహితులమని.. వెంకటేష్, నాగార్జున, చిరంజీవి, బాలకృష్ణ లాంటివారి కుటుంబాలతో తమ కుటుంబాలకు సన్నిహిత సంబంధాలు ఉండేవని జగపతి బాబు వివరించాడు. వెంకటేష్?తో సినిమా చేయాలని తనకు కూడా ఉందని, అయితే ఇప్పటివరకు సరైన అవకాశం కుదరలేదని తెలిపాడు. తామిద్దరికీ తగ్గ కథతో ఎవరైనా డైరెక్టర్ వస్తారేమో.. భవిష్యత్తులో అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. తన జీవితంలో కష్టాలు సంజయ్ దత్ లాంటి వారి జీవితాలతో పోల్చుకుంటే తన జీవితం ఎంతో అద్భుతంగా ఉందని, తృప్తితో జీవిస్తున్నానని జగపతి బాబు వెల్లడించాడు.

# 14 ఏళ్లకే మద్యానికి బానిసయ్యాను



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే వరుస సినిమాలతో దూసుకుపోతుంది హీరోయిన్ నిధి అగర్వాల్. హరిహర వీరమల్లు సినిమాతో అలరించిన ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల సంక్రాంతి పండక్కి రాజాసాబ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీకి మిశ్రమ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. రాజాసాబ్ మూవీ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి.. తనకు ఆల్కహాల్ అలవాటు ఉందని తెలిపింది. 14 ఏళ్ల వయసులోనే స్టార్ట్ చేసినట్లు చెప్పుకొచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీకి మిశ్రమ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. రాజాసాబ్ మూవీ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి.. తనకు ఆల్కహాల్ అలవాటు ఉందని తెలిపింది. 14 ఏళ్ల వయసులోనే స్టార్ట్ చేసినట్లు చెప్పుకొచ్చింది.ఆ సమయంలో తన స్నేహితులతో కలిసి ఆల్కహాల్ తాగడం ఫన్ గా ఉండేదని.. అప్పట్లో ఆల్కహాల్ తాగుతూ ఎంజాయ్ చేసినట్లు వెల్లడించింది. కానీ కొన్నేళ్ల తర్వాత ఆల్కహాల్ తనకు పడలేదని.. ఆ విషయం అర్థమైందని.. అప్పటి నుంచి మానేసినట్లు తెలిపింది. ఆ సమయంలో తన స్నేహితులతో కలిసి ఆల్కహాల్ తాగడం ఫన్ గా ఉండేదని.. అప్పట్లో ఆల్కహాల్ తాగుతూ ఎంజాయ్ చేసినట్లు వెల్లడించింది. కానీ కొన్నేళ్ల తర్వాత ఆల్కహాల్ తనకు పడలేదని.. ఆ విషయం అర్థమైందని.. అప్పటి నుంచి మానేసినట్లు తెలిపింది.మెల్లగా మందు తాగడం మానేశానని.. చివరగా ఆల్కహాల్ తాగి ఆరేళ్లు అయ్యిందని తెలిపింది. పార్టీలకు వెళ్లడం ఆల్కహాల్ తాగడం మానేశానని.. ఇప్పుడు తాను పార్టీలకు వెళ్లినా మందు తాగడం లేదని తెలిపింది. కేవలం గ్రీన్ టీ మాత్రమే తీసుకుంటానని అన్నారు.

# గ్లామర్ డోస్ పెంచేసిన బేబమ్మ



ఒకే ఒక్క సినిమాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ కృతి శెట్టి. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుంది. ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది కృతిశెట్టి. బుచ్చిబాబు సన దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఒకే ఒక్క సినిమాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ కృతి శెట్టి. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుంది. ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది కృతిశెట్టి. బుచ్చిబాబు సన దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఒకే ఒక్క సినిమాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ కృతి శెట్టి. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుంది. ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది కృతిశెట్టి. బుచ్చిబాబు సన దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత కృతి క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు క్యూ కట్టాయి. దాంతో వరుసగా సినిమాలు లైనప్ చేసింది. ఉప్పెన తర్వాత వచ్చిన శ్యామ్ సింగరాయ్ సినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. దాంతో ఈ బ్యూటీ పేరు మారుమ్రోగింది. ఈ సినిమా తర్వాత కృతి క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు క్యూ కట్టాయి. దాంతో వరుసగా సినిమాలు లైనప్ చేసింది. ఉప్పెన తర్వాత వచ్చిన శ్యామ్ సింగరాయ్ సినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. దాంతో ఈ బ్యూటీ పేరు మారుమ్రోగింది. అలాగే ఈ సినిమాతర్వాత వచ్చిన బంగార్రాజు కూడా హిట్ అయ్యింది. కానీ ఆతర్వాత కృతి శెట్టి నటించిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి. వరుసగా అరడజను ఫ్లాప్స్ అందుకుంది. దాంతో తెలుగులో ఈ చిన్నదానికి అవకాశాలు తగ్గుతూ వచ్చాయిఅలాగే ఈ సినిమాతర్వాత వచ్చిన బంగార్రాజు కూడా హిట్ అయ్యింది. కానీ ఆతర్వాత కృతి శెట్టి నటించిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి. వరుసగా అరడజను ఫ్లాప్స్ అందుకుంది. దాంతో తెలుగులో ఈ చిన్నదానికి దాంతో తమిళ్, మలయాళ సినిమాల వైపు అడుగులేసింది. ప్రస్తుతం తమిళ్ లో సినిమాలు చేస్తుంది. ఇదిలా ఉంటే రీసెంట్ డేస్ లో కృతి శెట్టి గ్లామర్ డోస్ పెంచేసింది. మొన్నటి వరకు పద్దతిగా కనిపించిన కృతిశెట్టి ఇప్పుడు ఓ రేంజ్ లో అందాలతో ఆకట్టుకుంటుంది. దాంతో తమిళ్, మలయాళ సినిమాల వైపు అడుగులేసింది. ప్రస్తుతం తమిళ్ లో సినిమాలు చేస్తుంది. ఇదిలా ఉంటే రీసెంట్ డేస్ లో కృతి శెట్టి గ్లామర్ డోస్ పెంచేసింది. మొన్నటి వరకు పద్దతిగా కనిపించిన కృతిశెట్టి ఇప్పుడు ఓ రేంజ్ లో అందాలతో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కృతి శెట్టి తన గ్లామర్ తో కట్టిపడేస్తుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్ళ మతి పోగొడుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కృతి శెట్టి తన గ్లామర్ తో కట్టిపడేస్తుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్ళ మతి పోగొడుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ షోలో 9 నెలల వరకు డబ్బులు ఇవ్వలేదు



బుల్లితెరపై జబర్దస్త్ కామెడీ షో ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చింది అని చెప్పడంలో సందేహం లేదు. ఇప్పటికే చాలా మంది నటీనటులు ఈ షో ద్వారా పాపులర్ అయ్యారు. అందులో రాజమౌళి ఒకరు. ఈ పేరు కంటే జబర్దస్త్ రాజమౌళి చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. తన హాస్య పాత్రలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటుడు, ఇటీవల సినిమాలలో అవకాశాలు రావడంతో జబర్దస్త్ నుండి విరామం తీసుకున్నారు. ఆయన లక్ష్యం ఎప్పుడూ వెండితెరపై కనిపించడమేనని తెలిపారు. ప్రస్తుతం తెలుగులో పలు చిత్రాలలో నటిస్తున్నారు. సినిమాలలో కేవలం కామెయో రోల్స్ కాకుండా, పూర్తి నిడివి గల పాత్రలు పోషిస్తున్నట్లు రాజమౌళి వెల్లడించారు. సినిమాలలో అవకాశాలు ఎక్కువగా రావడం వల్లే బ్రేక్ తీసుకున్నానని, జబర్దస్త్ టీం గానీ, తాను గానీ ఒకరినొకరు విడిచిపెట్టలేదని స్పష్టం చేశారు. తన ప్రధాన లక్ష్యం వెండితెరపై నటుడిగా నిలదొక్కుకోవడమేనని అన్నారుతన మొదటి స్టేజ్ పెర్ఫార్మెన్స్ నాల్గవ తరగతిలో జంగిల్ గూడెం గ్రామంలోని స్కూల్?లో జరిగిందని, ఆ తర్వాత డిగ్రీలో చీమా క్యాంపులలో కూడా ప్రదర్శనలు ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. రాకముందే చనిపోయారని, తన పేరు రాజమౌళి అని తన తల్లిదండ్రులు పెట్టారని, ఎస్.ఎస్. రాజమౌళి గారు ఫేమస్ అయిన తర్వాత పెట్టుకున్న పేరు కాదని స్పష్టం చేశారు. కరోనా సమయంలో తీవ్రమైన అనారోగ్యానికి గురై, కూకట్?పల్లిలోని పద్మజ హాస్పిటల్?లో చేరి మృత్యు అంచుల దాకా వెళ్లి వచ్చానని, అది తనకు చాలా భయంకరమైన అనుభవమని వివరించారు. డాక్టర్లు, తన అభిమానుల ఆశీస్సుల వల్లనే మళ్లీ బ్రతకగలిగానని కృతజ్ఞతలు తెలిపారు. భోలే సార్, ఎలందర్, బలగం వేణు వంటి వారు తన కెరీర్ ఎదుగుదలకు తోడ్పడ్డారని పేర్కొన్నారు. 2014లో బలగం వేణు టీమ్ ద్వారా జబర్దస్త్?లో తన ప్రయాణం మొదలైందని, ఆ తర్వాత ఆర్.పి. బుల్లెట్ భాస్కర్ టీమ్?లతో కలిసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

# కన్నీళ్లు పెట్టుకున్న రాజీవ్ కనకాల



ఎన్నో సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు నటుడు రాజీవ్ కనకాల. చిన్న చిన్న పాత్రలతో పాటు విలన్ పాత్రల్లోనూ నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు ఈ సీనియర్ నటుడు. ఎంతో మంది స్టార్ హీరోలతో కలిసి నటించారు రాజీవ్ కనకాల. నటుడిగా, విలన్ గా, సహాయక నటుడిగా, కమెడియన్ గా, యాంకర్ గా.. ఇలా తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కాగా రాజీవ్ కనకాల గతంలో ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాలను, సినీ ప్రస్థానం గురించి మాట్లారు. మూడు సంవత్సరాల్లో (2018–2020 మధ్య) తన తల్లి, చెల్లెలు శ్రీలక్ష్మి, తండ్రి దేవదాస్ కనకాలలను వరుసగా కోల్పోయిన విషాద సంఘటనలు తనను ఎంతగానో కలచివేశాయని ఆయన తెలిపారు.ఆ సమయంలో తాను సినిమాలపై దృష్టి సారించలేకపోయానని, మానసికంగా ఎంతో బాధపడ్డానని తెలిపారు రాజీవ్. నారప్ప సినిమా షూటింగ్?లో ఉన్నప్పుడు, పాండమిక్ సమయంలో తన చెల్లెలు శ్రీలక్ష్మి అనారోగ్యానికి గురయ్యారని రాజీవ్ కనకాల తెలిపారు. మధురైలో షూటింగ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత, శ్రీలక్ష్మి అనారోగ్యం విషమించింది, లాక్?డౌన్ సమయంలోనే ఆమె ఏప్రిల్ ఆరవ తేదీన తుది శ్వాస విడిచారని కన్నీటి పర్యంతమయ్యారు రాజీవ్. శ్రీలక్ష్మికి నాల్గవ దశ క్యాన్సర్ ఉందని చివరి నిమిషంలోనే తెలిసిందని, చివరి వారం రోజులు ఆమెతోనే గడిపానని, ఆమె పక్కన సంతోషంగా అందరూ ఉండాలని భావించామని తెలిపారు.ఒక వారం రోజుల్లోనే చనిపోయింది. ఆమె బాధను చూడలేక నేనే ఇక చాల్లే ఇంకా పెట్టుకోకు ప్రాణాన్ని వదిలేయ్ అయ్యాను.. అంటూ ఎమోషనల్ అయ్యారు రాజీవ్ కనకాల. శ్రీలక్ష్మి తనకన్నా ఒకటిన్నర సంవత్సరం చిన్నదని, ఆమెపై తమ తండ్రికి విపరీతమైన ప్రేమ ఉండేదని గుర్తుచేసుకున్నారు. వరుసగా తల్లి, చెల్లెలు శ్రీలక్ష్మి, తండ్రి దేవదాస్ ను కోల్పోవడం రాజీవ్ కనకాల జీవితంలో ఎంతో విషాదాన్ని నింపింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794